ఎడిటర్ : రత్నం నారరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

గురువారం

15 ఆగష్టు 2024

సంపుటి : 02

సంచిక : 70

పేజీలు : 10

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



# పంద్రాగస్ట్ వేడుకలకు ఎర్రకోట సిద్ధం

- జాతీయ జెండా ఆవిష్కరించనున్న ప్రధాని మోడీ
- 6వేల మంది ప్రత్యేక అతిథులకు ఆహ్వానం
- ఢిల్లీ విమానాశ్రయంలో తనిఖీలు ముమ్మరం

**తరంగాలు/న్యూఢిల్లీ,**

78వ స్వాతంత్య్ర వేడుకల నిర్వహణకు దిల్లీలోని ఎర్రకోట ముస్తాబయ్యింది. ఈ వేడుకలకు దాదాపు 6 వేల మంది ప్రత్యేక అతిథులకు ఆహ్వానం అందింది. ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ జెండా ఆవిష్కరించిన తర్వాత జాతినుద్దేశించి ప్రసంగించనున్నారు. వివిధ రంగాల్లో రాణించిన, ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది పొందిన వారిలో కొందరిని కేంద్రం ప్రత్యేక అతిథులుగా ఈ కార్యక్రమానికి ఆహ్వానించింది. ఇటీవల పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత బృందాలకు కూడా ఆహ్వానం పంపింది. ఎర్రకోట వేదికగా గురువారం జరగనున్న 78వ స్వాతంత్య్ర వేడుకలకు దాదాపు 400 మంది పంచాయతీరాజ్ సంస్థల మహిళా ప్రతినిధులను

-మిగతా 2 లో



## ప్రపంచంలోనే ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు మరువలేనివి
పోరాట యోధుల కలలు సాకారం చేసుకోవాలి
పీడకలను మిగిల్చిన దేశ విభజన
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిని రాష్ట్రపతి

**తరంగాలు/న్యూఢిల్లీ,**

దేశం కోసం త్యాగాలు చేసిన వారికి సెల్యూట్ చేస్తున్నానని భారత రాష్ట్రపది ద్రౌపది ముర్ము అన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. పోరాటంలో పాల్గొన్న వారి కలలు సాకారం కావాలన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, సర్దార్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, బాబాసాహెబ్ అంబేద్కర్, భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్‌ను గుర్తు

-మిగతా 2 లో

## పెట్టుబడుల పర్యటన విజయవంతం

విదేశీ పర్యటనలో రూ. 31వేల 500 కోట్ల ఒప్పందాలు
ఒప్పందంలో భాగంగానే కాగ్నిజెంట్ క్యాంపస్ ఏర్పాటు
కోకాపేటలో క్యాంపస్‌కు సిఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన

**తరంగాలు-హైదరాబాద్**



పెట్టుబడుల ఆకర్షణే మా ప్రధాన ఎజెండాగా విదేశీ పర్యటన విజయవంతంగా సాగిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విదేశీ పర్యటనలో రూ. 31వేల 500 కోట్ల పెట్టుబడులు సాధించామన్నారు. మేం కొత్త సిటీని నిర్మించాలని భావిస్తున్నాం.. ఫ్యూచర్ సిటీలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. కాగ్నిజెంట్ కూడా ఫ్యూచర్ సిటీలో సంస్థను నెలకొల్పాలని అన్నారు. ప్రభుత్వాలు మారినా పని విధానం మారలేదు.. నా పోటీ ఏపీ, తమిళనాడుతో కాదు.. నా పోటీ ప్రపంచంతోనే అని సిఎం రేవంత్ చెప్పారు. రాష్ట్రాన్ని మూడు విభాగాలుగా విభజించి అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణ ఫ్యూచర్

-మిగతా 2 లో




## ఎమ్మెల్సీల నియామకానికి లైన్ క్లియర్

హైకోర్టు తీర్పుపై స్టే విధించిన సుప్రీం
నియామకాన్ని అడ్డుకోలేమన్న సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ,**

తెలంగాణలో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల నియామకానికి లైన్ క్లియరైంది. ఇప్పటికే కోదండరాం, అమిర్ అలీఖాన్ లను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేయాలని రాష్ట్ర కేబినెట్ గవర్నర్ కు సిఫార్స్ చేసింది. ఐతే కొత్త నియామకాలపై స్టే విధించాలని కోరుతూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ సుప్రీం కోర్టుకు వెళ్లారు. దీంతో గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పుపై బుధవారం సుప్రీం స్టే ఇచ్చింది.

-మిగతా 2 లో



## ఢిల్లీలో హై అలర్ట్ ప్రకటించిన పోలీసులు

-ఉగ్ర మూకల హెచ్చరికలతో అప్రమత్తం
-అడుగడుగునా తనిఖీలు ముమ్మరం

**న్యూఢిల్లీ,**

దేశ రాజధాని ఢిల్లీలో భద్రతాధికారులు హైఅలర్ట్ ప్రకటించారు. స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలకు ఉగ్ర ముప్పు పొంచి ఉన్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించడంతో ఢిల్లీ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎర్రకోటపై నుంచి ప్రధాని

-మిగతా 2 లో



## కంపు కొడుతున్న పల్లెలు, పట్టణాలు

కాంగ్రెస్ పాలనలో పారిశుద్ధ్యం కొరవడింది
నిధులు విడుదల లేక నీరసించిన గ్రామాలు
మాజీమంత్రి కెటిఆర్ ఘాటు విమర్శలు

**తరంగాలు-హైదరాబాద్,**

కాంగ్రెస్ పాలనలో.. పల్లెలు, పట్టణాలు కంపు కొడుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఓవైపు తెలంగాణ పల్లెల్లో పాలన పూర్తిగా పడకేసింది.. మరోవైపు పట్టణాల్లో పరిస్థితి అధ్వాన్నంగా మారింది.. ప్రజా పాలన అంటే ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. అటు కేంద్రం నుంచి, ఇటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోవడంతో పంచాయతీలు తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడు తున్నాయి. పాత పనులకు

-మిగతా 2 లో



## మెట్రో స్టేషన్లలో ఫ్రీ పార్కింగ్ తొలగింపు

ప్రకటన విడుదల చేసిన మెట్రో అధికారులు

**హైదరాబాద్,**

: మెట్రో స్టేషన్ వద్ద ఫ్రీ పార్కింగ్ సౌకర్యాన్ని హైదరాబాద్ మెట్రో రైలు యాజమాన్యం తొలగించింది. దీంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పలేదు. నాగోల్ మెట్రో స్టేషన్‌లో ఇప్పటి వరకు ఉచితంగా ఉన్న పార్కింగ్‌ను తొలగించి.. గంటకు ఓ రేటు చొప్పున

-మిగతా 2 లో

## జూనియర్ డాక్టర్‌పై సామూహిక అత్యాచారం హత్య



- కేసులో వెలుగులోకి వస్తున్న భయానక విషయాలు
- తక్షణం చర్యలు తీసుకోవాలని రాహుల్ డిమాండ్

**తరంగాలు-న్యూఢిల్లీ,**

పశ్చిమ బెంగాల్‌లో జూనియర్ డాక్టర్‌పై హత్యాచార ఘటన దేశాన్ని కుదిపేస్తోంది. ఈ కేసుకు సంబంధించిన భయానక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. సామూహిక అత్యాచారం జరిగి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా ఈ ఘటనపై స్పందించారు. ఈ దారుణంతో యావత్ దేశం ఉలిక్కిపడిందని, వైద్యవర్గాలు, మహిళల్లో అభద్రతా వాతావరణం నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. 'బాధిత కుటుంబానికి న్యాయం చేయడానికి బదులు నిందితుడిని కాపాడేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఆసుపత్రి, స్థానిక

-మిగతా 2 లో

# ఎమ్మెల్సీల నియామకానికి లైన్ క్లీయర్

(మొదటి తరువాయి)
మరోవైపు కొత్త నియామకాలను చేపట్టకుండా ఆపాలన్న పిటిషనర్ల కోరికను సుప్రీం తిరస్కరించింది. గవర్నర్, ప్రభుత్వ హక్కులను హరించినట్లే అవుతుందని తెలిపింది. ఎప్పటికప్పుడు నియామకాలు చేపట్టడం ప్రభుత్వ విధి అని వ్యాఖ్యానించింది. ఎమ్మెల్సీల నియామకంపై గతంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే విధించిందంతో కొత్త వారికి లైన్ క్లీయర్ అయ్యింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు స్టే అమల్లో ఉంటుందని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. తమ నియామకాన్ని పక్కన పెట్టి కొత్తగా ఎమ్మెల్సీలను గవర్నర్ కోటాలో ఎంపిక చేయడాన్ని సవాలు చేస్తూ భారాస నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై అత్యున్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. కొత్తగా ఎమ్మెల్సీలను నియమించకుండా స్టే విధించాలని పిటిషనర్లు కోరగా.. ధర్మాసనం నిరాకరించింది. కొత్త ఎమ్మెల్సీల నియామకాన్ని అడ్డుకుంటే గవర్నర్, ప్రభుత్వ హక్కులు హరించినట్లు అవుతుందని వ్యాఖ్యానించింది. ఎప్పటికప్పుడు నియామకాలు చేపట్టడం ప్రభుత్వ విధి అని పేర్కొంది. అనంతరం పిటిషన్‌పై విచారణను ధర్మాసనం నాలుగు వారాల పాటు వాయిదా వేసింది. ప్రతివాదులుగా ఉన్న గవర్నర్, రాష్ట్ర ప్రభుత్వానికి జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ ప్రసన్న బాలచంద్ర వరలే ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.

# ఢిల్లీలో హై అలర్ట్ ప్రకటించిన పోలీసులు

(మొదటి తరువాయి)

జెండా ఎగురేసి ప్రసంగించనున్నారు. దీంతో భారీగా భద్రతా ఏర్పాట్లు చేశారు. ఉగ్ర హెచ్చరికల నేపథ్యంలో తనిఖీలు ముమ్మరం చేశారు. జమ్మూలోని ఓ ఉగ్ర సంస్థ నుంచి ఇద్దరు ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడికి పాల్పడ వచ్చని నిఘా వర్గాలకు సమాచారం అందింది. కేవలం ఆగస్టు 15 నాడే ఈ దాడి జరుగుతుందని చెప్పలే మని, పంద్రాగస్టు వేడుకల సందర్భంగా భద్రత పటిష్టంగా ఉండటంతో రెండ్రోజుల తర్వాత కూడా దాడి జరిగే ప్రమాదం ఉందని అధికారులు చెబుతున్నారు. ఉగ్రవాదుల సంభాషణలను నిఘా వర్గాలు వినడంతో ఈ విషయం బయటపడింది. ఇప్పటికే పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ పంజాబ్‌లోని గ్యాంగ్‌స్టర్లు, అతివాదులు, ఉగ్రవాదులతో స్థానికంగా జరిగే స్వాతంత్ర్య వేడుకలు, అమర్‌నాథ్ యాత్రకు ఆటంకం కలిగించేలా పథకాన్ని రచిస్తున్నట్లు కూడా భద్రతా వర్గాల చెబుతున్నాయి. ఇటీవల పరిణామాలను చూస్తే కథువా, దోడా, ఉధంపూర్, రాజౌరీ, పూంఛ్ జిల్లాల్లో ఉగ్ర కదలికలున్నట్లు భద్రతా బలగాలు చెబుతున్నాయి. కాగా జమ్మూలోని దోడా జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో భద్రతా దళాలు ఒక ఉగ్రవాదిని మట్టుబెట్టాయి. అత్యాధునిక ఎం4 రైఫిల్‌ను స్వాధీనం చేసుకొన్నాయి. వీటితోపాటు మూడు బ్యాక్‌ప్యాక్ బ్యాగ్‌లను ఆ ప్రాంతంలో గుర్తించారు. మంగళవారం రాత్రి ఇక్కడి అక్రా అటవీ ప్రాంతంలోని నదీ పరీవాహక ప్రాంతంలో ఉగ్రవాదులు, భద్రతా దళాలకు మధ్య ఎన్‌కౌంటర్ మొదలైంది. అమెరికా తయారీ ఎం4 కార్బైన్‌ను ఇటీవల కాలంలో ఉగ్రవాదులు ఎక్కువగా వినియోగిస్తున్నారు. నాటో దళాలు వాడే ఎం16ఏ2కు ఇది తేలికపాటి రకం. 2.5 కేజీల బరువు ఉంటుంది. పొట్టి బ్యారెల్‌తో వేగంగా కదలడానికి అనువైంది. 2021లో అఫ్ఘానిస్థాన్ నుంచి అమెరికా దళాలు బిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలను వదిలి వెళ్లిపోయారు. వాటిని పాకిస్థాన్‌లోని ఉగ్ర సంస్థలైన లష్కరే, జైషేలు తాలిబన్ల నుంచి కొనుగోలు చేస్తున్నాయి. అవి గత కొంత కాలంగా మెల్లమెల్లగా పాక్ నుంచి కశ్మీర్‌లోకి చేరుతున్నాయి.

# కంపు కొడుతున్న పల్లెలు, పట్టణాలు

(మొదటి తరువాయి)
ఎనిమిది నెలలైనా బిల్లులు చెల్లించకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకు పోయిన తాజా మాజీ సర్పంచ్‌ల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పారిశుధ్యం, డ్రైనేజీ నిర్వహణ అధ్వాన్నంగా మారడంతో.. ప్లలెల్లో ప్రజల జీవనం దినదిన గండంలా మారింది. దోమల మందుకు కూడా నిధులు లేకపోవడంతో పంచాయతీల్లో డెంగ్యూ, మలేరియా విజృంభిస్తున్నాయి. పంచాయతీలకు నిధులివ్వకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనా.. మీ ప్రజాపాలన అంటే.. ?? అని కేటీఆర్ నిలదీశారు. బీఆర్ఎస్ పాలనలో ప్రతి నెలా పంచాయితీలకు ఠంచన్‌గా రూ.275 కోట్లు విడుదల చేశాం. నేడు.. పెండింగ్ బిల్లులు చెల్లించాలని అడిగిన పాపానికి 1800 మాజీ సర్పంచ్‌లపై నిర్బంధాలు.. అక్రమ అరెస్టులు. 15వ ఆర్థిక సంఘం నుంచి అందిన రూ.500 కోట్ల నిధులను గ్రామపంచాయతీలకు ఇంకెప్పుడు ఇస్తారు..? ఉపాధి హామీ పథకం, హెల్త్ మిషన్ నుంచి వచ్చిన రూ.2100 కోట్ల కేంద్ర నిధులను ఎందుకు దారి మళ్లించారు.. 12,769 పంచాయితీల్లో పేరుకుపోయిన విద్యుత్ బకాయిలే రూ.4305 కోట్లని అంచనా. వాటి పరిస్థితి ఏంటని కేటీఆర్ ప్రశ్నించారు. దేశానికే పట్టుగొమ్మలుగా భావించే పల్లెలపై కాంగ్రెస్ పాలనలో ఎందుకింత నిర్లక్ష్యం.. కాంగ్రెస్ పాలనలో.. ప్లలెల్లో పాలన పూర్తిగా పడకేస్తే.. ఇక పట్టణాలు పెను సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. గ్రేటర్ తోపాటు.. రాష్ట్రంలోని 12 కార్పొరేషన్లు, 129 మున్సిపాలిటీల్లో కనీసం కార్మికులకు వేతనాలు కూడా చెల్లించలేని దుస్థితి. రాష్ట్ర బ్జడెట్ లో జీహెచ్ఎంసీకి అరకొర నిధులు కేటాయించడంతో.. మహానగరంలో అభివృద్ధి పనులు పూర్తిగా మూలనపడిన మాట వాస్తవం కాదా.. కాంగ్రెస్ చెప్పుకునే ప్రజాపాలనలో.. పల్లె ప్రగతికి పాతరేసి.. పట్టణ ప్రగతిని అడ్రస్ లేకుండా చేసిన మాట నిజం కాదా.. అని కేటీఆర్ అడిగారు. ÷ఎన్సిపాలిటీల్లో పెండింగ్ పనులకు మోక్షం లేదు.. కొత్త పనులకు ప్రణాళిక లేదు. నిధులు లేక పూర్తిగా నీరసించిన మున్సిపాలిటీల్లో కనీసం అత్యవసర మరమ్మత్తులకు కూడా పైసలు లేకపోవడం దుర్మార్గం కాదా..? వర్షాకాలంలో అధ్వాన్నంగా మారిన రోడ్లతో ప్రతినిత్యం అవస్థలు పడుతున్న ప్రజలకు ఏం సమాధానం చెబుతారు..? మున్సిపాలిటీల్లో రూ.1200 కోట్లకుపైగా ఉన్న పెండింగ్ బిల్లులను ఇంకెప్పుడు విడుదల చేస్తారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రే స్వయంగా పర్యవేక్షిస్తున్న మున్సిపల్ శాఖకే ఈస్థాయిలో నిధుల కొరత ఉంటే.. ఇక ఇతర శాఖల దుస్థితి ఏమిటి..? అని
కేటీఆర్ మండిపడ్డారు. ఆగష్టు 15 లోపు బకాయిలు చెల్లించకపోతే ఆందోళనకు సిద్ధమవుతున్న మున్సిపల్ కాంట్రాక్టర్ల కష్టాలను తీర్చే తీరిక ఈ ప్రభుత్వానికి ఉందా..? కనీసం కార్మికులకు వేతనాలు కూడా చెల్లించలేని దుస్థితి నుంచి పురపాలక శాఖను ఇప్పటికైనా గ్టటెక్కించే ధైర్యం ఉందా..? మున్సిపాలిటీల్లో దెబ్బతిన్న రోడ్లు, పొంగిపొర్లుతున్న డ్రైనేజీల మరమ్మత్తులను యుద్ధప్రాతిపదికన చేపట్టే ఆలోచన ఉందా..?

# పంద్రాగస్ట్ వేడుకలకు ఎర్రకోట సిద్ధం

(మొదటి తరువాయి)
ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించినట్లు సంబంధిత మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. సుమారు 45 మంది 'లఖ్‌పతీ దీదీలు', 30 మంది 'డ్రోన్ దీదీల'ను కూడా ఆహ్వానించినట్లు గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడించారు. ఇదిలావుంటే స్వాతంత్ర్య దినోత్సవం వేళ.. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా దేశ రాజధాని దిల్లీలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా విమానాశ్రయాల్లో తనిఖీలు తీవ్రమయ్యాయి. దీంతో దిల్లీ ఎయిర్‌పోర్టులో ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో దేశీయ విమానయాన సంస్థ ఇండిగో అడ్వైజరీ జారీచేసింది. 'స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విమానాశ్రయంలో భద్రతతో పాటు సంబంధిత తనిఖీలు ఎక్కువగా ఉంటాయి. ఎలాంటి అవాంతరాలు లేకుండా అవసరమైన భద్రతా తనిఖీలు పూర్తి చేసేందుకు తగిన సమయం కేటాయించాలని ప్రయాణికులను కోరుతున్నాం' అని ఇండిగో పేర్కొంది. మరోవైపు ప్రయాణికులతో రద్దీగా ఉన్న ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఫొటోలు, వీడియోలు నెట్టింట్లో వైరల్ అయ్యాయి. ఇక ఈ తనిఖీలతో ప్రయాణికులు గందరగోళానికి గురయ్యారు. దీనిపై ముందుగా ఎలాంటి సమాచారం లేదని పోస్టులు పెడుతున్నారు. తాను కూడా ఈ రద్దీలో చిక్కుకు పోయినట్లు ఎడల్‌వీస్ సీఈఓ, ఎండీ రాధికా గుప్తా వెల్లడించారు. సిబ్బంది సహకారంతో సమయానికే విమానం ఎక్కినట్లు తెలిపారు. ప్రయాణికుల ఆందోళన వేళ.. దిల్లీ విమానాశ్రయం స్పందించింది. ఆగస్టు 15 వేళ అదనపు తనిఖీల వల్లే అధిక సమయం పడుతోందని తెలిపింది. ప్రయాణికుల బాధ అర్థమవుతోందని, అసౌకర్యానికి చింతిస్తున్నామని వెల్లడించింది.

# ప్రపంచంలోనే ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

(మొదటి తరువాయి)
చేసుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతినుద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె దేశ ప్రజలకు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ దేశం స్వాతంత్ర్యం÷-ర కోసం ప్రతి ఒక్క వర్గం పోరాటం చేసిందన్నారు. ప్రపంచంలోనే ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలవడం గర్వకారణమని చెప్పారు. ఎందరెందరో సమరయోధుల పోరాట ఫలితంగా దేశానికి స్వాతంత్ర్య సిద్ధించిందని, భగత్ సింగ్, చంద్రశేఖర్, ఆజాద్, సుఖదేవ్ వంటి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు నిరుపమానమని రాష్ట్రపతి ఈ సందర్భంగా కొనియాడారు. ఆగస్టు 14వ తేదీన దేశ విభజన నాటి పీడకలను స్మరించుకునే రోజు ఇదని, విభజన సమయంలో వేలాది మంది బలవంతంగా దేశం విడిచివెళ్లారని, అనేక మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నాటి ట్రాజెడీని స్ఫురణకు తెచ్చుకుని, సమష్టిగా బాధిత కుటుంబాలకు బాసటగా నిలవాలని అన్నారు. రాజ్యాంగ విలువలతో భారత్ ముందుకు వెళుతోందని చెప్పారు. ఈ సంవత్సరం ప్రారంభంలో జరిగిన లోక్‌సభ ఎన్నికలు మానవ జాతి చూసిన అతిపెద్ద ఎన్నికల కసరత్తు అని పేర్కొన్నారు. విజయవంతంగా ఎన్నికలను నిర్వహించడం ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య శక్తులను బలోపేతం చేస్తుందన్నారు. ఎన్నికలు శక్తివంతమైన ప్రజాస్వామ్యాన్ని ప్రస్ఫుటం చేశాయని.. ఎన్నికలు సజావుగా నిర్వహించిన ఈసీకి అభినందనలు తెలిపారు. ఎండ వేడిని తట్టుకొని ఓటర్లకు సహకారం అందించిన అధికారులు, భద్రతా సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో త్రివర్ణాన్ని ఆవిష్కరించడం ఉత్కంఠభరితమైన అనుభూతిని కలిగిస్తోందన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోవడానికి దేశం సిద్ధమవుతున్నందుకు నేను సంతోషిస్తున్నానన్నారు. త్రివర్ణ రంగులజెండా ఎగురవేయడం ఎల్లప్పుడూ మన హృదయాలను పులకింపజేస్తుందన్నారు. దేశవ్యాప్త ఉద్యమంగా జరిగిన స్వాతంత్ర్య పోరాటంలో అన్ని వర్గాలు పాల్గొన్నాయన్నారు. గిరిజనుల్లో తిల్కా మాంఝీ, బిర్సా ముండా, లక్ష్మణ్ నాయక్ తదితరుల త్యాగాలకు ఇప్పుడు ప్రశంసలు దక్కుతున్నాయన్నారు. బిర్సా ముండా జన్మదినాన్ని దేశం జనజాతీయ గౌరవ్ దివస్‌గా జరుపుకుంటున్నామన్నారు. వచ్చే ఏడాది ఆయన 150వ జయంతి వేడుకలు జాతీయ పునరుజ్జీవనానికి ఆయన చేసిన కృషిని మరింత గౌరవించే అవకాశంగా ఉంటుందని పేర్కొన్నారు. దేశం విభజన భయాందోళనలను గుర్తుచేసుకునే రోజు ఆగస్టు 14న విభజన్ విభిషిక స్మృతి దివస్‌ను పాటిస్తున్నదని.. దేశ విభజనతో లక్షలాది మంది వలసల వెళ్లారని, లక్షలాది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. కేంద్రం సామాజిక న్యాయానికి కేంద్రం అధిక ప్రాధాన్యం ఇస్తుందని.. ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టిందని పేర్కొన్నారు.

# పెట్టుబడుల పర్యటన విజయవంతం

(మొదటి తరువాయి)
సిటీగా మారనుంది..అర్బన్, సెమీ అర్బన్, రూరల్ గా తీర్చిదిద్దుతామన్నారు. హైదరాబాద్ ను ప్రపంచ ముఖచిత్రంలో నిలబెడతామని చెప్పారు. బుధవారం హైదరాబాద్ లోని కోకాపేట్‌లో కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ ప్రారంభించారు. కాగ్నిజెంట్ కు మేం వంద శాతం సపోర్ట్ చేస్తామన్నారు. ఆగస్టు5న న్యూజెర్సీలో కాగ్నిజెంట్ తో ఒప్పందం చేసుకున్నామన్నారు. ప్రతి రంగంలో హైదరాబాద్ రాణిస్తోంది.. తెలంగాణలో అత్యధికంగా ఉద్యోగాలిచ్చిన రెండో సంస్థ కాగ్నిజెంట్ అన్నారు. ప్రపంచ అవసరాలను తీర్చేందుకు ఫోర్త్ సిటీని నిర్మిస్తున్నాం.. తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి.. భద్రత, లాభం ఉంటుంది.. పెట్టబడులు పెట్టేవారిని మా ప్రభు త్వం రక్షణ ఇస్తుంది సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇదిలావుంటే ఫ్యూచర్ తెలంగాణ నినాదానికి మంచి రెస్పాన్స్ వచ్చిందని ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. వరల్డ్ బ్యాంక్ ప్రెసిడెంట్‌తో మంచి వాతావరణంలో చర్చలు ఫలప్రదంగా జరిగాయని కొనియాడారు. ఫారిన్ టూర్ నుంచి సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు హైదరాబాద్‌కు చేరుకున్నారు. 11 రోజుల తరువాత సిఎం హైదరాబాద్‌కు చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. విదేశాల్లో తెలంగాణకు మంచి ఎంకరేజ్ మెంట్ ఉందని, తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఉత్సాహంగా ఉన్నారని, కాగ్నిజెంట్‌తో పాటు చాలు కంపెనీలు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయని మంత్రి శ్రీధర్ బాబు తెలియజేశారు. రాజకీయాలకు అతీతంగా నగరాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. మూసీనది పునర్ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. తాము ఎలాంటి భేషజాలకు వెళ్లకుండా అభివృద్ధి కోసం పని చేస్తున్నామని, విదేశీ పారిశ్రామికవేత్తలకు నమ్మకం కలిగించేలా చర్చలు జరిపామని, రాజకీయాలకు అతీతంగా విదేశాల్లో అందరినీ కలిశామని బాబు స్పష్టం చేశారు. ఐటి, ఇండస్ట్రీస్ రంగాల్లో మరిన్ని పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి విదేశీయులు ఉత్సాహం చూపిస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఫ్యూచర్ సిటీ విషయంలో కూడా చాలా మంది ఆసక్తి చూపెట్టారని వెల్లడించారు. రాబోయే రెండు మూడేళ్లలో రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందో ఈ రోజు ఈ అడుగులు వేసి చూపించామన్నారు. కాగ్నిజెంట్‌తో పాటు ఇతర కంపెనీలు కూడా హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపిస్తున్నారని చెప్పుకొచ్చారు. వారందరికీ నమ్మకం కల్పించడానికి అభయం ఇవ్వడానికి ముఖ్యమంత్రి పర్యటించారని మంత్రి స్పష్టం చేశారు. వరల్డ్ బ్యాంక్ ప్రెసిడెంట్‌తో పాటు ఇతర పారిశ్రామిక వేత్తలతో మాట్లాడడం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా మంచి ఉదాహరణలు తీసుకొని మూసీ నది పునర్నిర్మాణం చేస్తామని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. మూసీ నది పునర్నిర్మాణం ఒక గ్రీన్ ప్రాజెక్ట్‌గా ముందుకు తీసుకెళ్తామన్నారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రగతిని ముందుకు తీసుకెళ్తామనే నమ్మకాన్ని వారిలో కల్పించామన్నారు.

# జూనియర్ డాక్టర్‌పై సామూహిక అత్యాచారం హత్య

(మొదటి తరువాయి)
యంత్రాంగంపై పలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. మెడికల్ కాలేజ్ వంటి ప్రదేశాల్లోనే డాక్టర్లకు భద్రత లేకపోతే.. పై చదువుల కోసం ఆడపిల్లలను వారి తల్లిదండ్రులు బయటకు ఎలా పంపిస్తారు..? నిర్భయ కేసు తర్వాత కఠిన చట్టాలు వచ్చినప్పటికీ ఇలాంటి నేరాలను నిలువరించడంలో ఎందుకు విఫలం అవుతున్నాం. హాథ్రస్ నుంచి ఉన్నావ్, కథువా నుంచి కోల్‌కతా వరకు.. ఇలా వెలుగులోకి వస్తోన్న ఘటనలపై ప్రతిపార్టీ, సమాజం తీవ్ర చర్చ జరపాలి. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి' అని రాహుల్ పోస్టు పెట్టారు. బెంగాల్ హత్యాచార కేసులో బాధిత కుటుంబానికి ఎట్టిపరిస్థితుల్లోనూ న్యాయం జరగాలని, దోషులకు తగిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఘటనపై ఇప్పటికే కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకాగాంధీ స్పందించారు. ఇది హృదయవిదారక ఘటన అని వ్యాఖ్యానించిన ఆమె.. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని తృణమూల్ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఆ జూనియర్ వైద్యురాలు ఆసుపత్రిలో గురువారం రాత్రి విధుల్లో ఉన్నారు. శుక్రవారం ఉదయం ఆసుపత్రి సెమినార్ హాలులో అర్ధనగ్న స్థితిలో శవమై కనిపించారు. ఈ కేసులో పోలీసు వాలంటీర్ అయిన నిందితుడు సంజయ్ రాయ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఆమె మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించగా.. పలు భయానక విషయాలు వెలుగులోకి వచ్చాయి. 'ఆమె శరీరానికి అయిన గాయాలను చూస్తుంటే ఒక వ్యక్తి మాత్రమే దాడి చేసినట్లు కన్పించట్లేదు. మృతురాలి వ్యక్తిగత అవయవాల్లో 150 మిల్లీగ్రాములు వీర్యం ఉన్నట్లు పోస్ట్‌మార్టం నివేదికలో ఉంది. ఆ మోతాదు కేవలం ఒకే వ్యక్తికి సాధ్యం కాదు.

# మెట్రో స్టేషన్లలో ఫ్రీ పార్కింగ్ తొలగింపు

(మొదటి తరువాయి)
రేటు ఫిక్స్ చేస్తూ యాజమాన్యం పెయిడ్ పార్కింగ్ బోర్డును తగిలించింది. ఇది చూసిన ప్రయాణికులు ఓ రేంజ్‌లో ఫైర్ అవుతున్నారు. ఇప్పటికే మెట్రో చార్జీలు తలకుమించిన పరిణమించాయని, మళ్లీ పార్కింగ్ పేరుతో కొత్తగా దోపడీ మొదలు పెట్టారంటూ ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై హెచ్ఎంఆర్ వెంటనే స్పందించి ఫ్రీ పార్కింగ్‌ను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో.. పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని ప్రయాణికులు హెచ్చరిచారు. అయితే, పెయిడ్ పార్కింగ్‌లో బైక్ పార్క్ చేయాలంటే 2 గంటలకు రూ.10, 8 గంటలకు రూ.25, 12 గంటలకు రూ.40 చెల్లించాలంటూ హెచ్ఎంఆర్ రేట్లు ఫిక్స్ చేసింది. ఇకపై సిటీలో అన్ని మెట్రో స్టేషన్లలో పార్కింగ్ కు డబ్బులు చెల్లించాల్సిందేనని ఈ విషయాన్ని ఎల్ అండ్ టీ కంపెనీ స్పష్టం చేసింది. నిన్నటి వరకు హైదరాబాద్ సిటీలోని నాగోల్, మియాపూర్ స్టేషన్లలో ఫ్రీ పార్కింగ్ కొనసాగింది. అయితే ఇకపై ఈ రెండు స్టేషనల్లో ఫ్రీ పార్కింగ్ ఎత్తివేస్తున్నట్లు చెప్పింది. ఇప్పటికే మిగతా అన్ని స్టేషన్లలో కంపెనీలు పెయిడ్ పార్కింగ్ అమలు చేస్తున్నాయి. కారిడార్లు, 59 స్టేషన్లలో 40 స్టేషన్లలో పార్కింగ్ సదుపాయం ఉంది. చివరి స్టేషన్ అయిన నాగోల్ వద్ద ఆగస్టు 25 నుంచి నాగోల్ మెట్రో స్టేషన్ లో, సెప్టెంబర్ 1 నుంచి మియాపూర్ మెట్రో స్టేషన్ లో పెయిడ్ పార్కింగ్ అమలు జరుగుతుందన్నారు.బుధవారం పైలట్ రన్ గా పెయిడ్ పార్కింగ్ స్టార్ట్ చేశామని ఎల్ అండ్ టీ అధికారులు చెప్పారు.ప్రయాణికుల అసౌకర్యానికి చింతిస్తున్నాం..పార్కింగ్ ప్రదేశాల్లో మెరుగైన సదుపాయాలు, సౌకర్యాల కోసం పార్కింగ్ ఫీజులను పర్మినెంట్ గా డిస్ ప్లే చేస్తున్నామన్నారు ఎల్ అండ్ టీ అధికారులు.

# ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలి

**ఆగస్టు 22 న ఛలో హైదరాబాద్ -సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రన్న**



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రన్న, గడ్డం సదానందంలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం ఖిలా వరంగల్ పడమరకోట చమాన్ లోని అమరవీరుల స్తూపం వద్ద సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో "కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 22న చలో హైదరాబాద్" కార్యక్రమం "వాల్ పోస్టర్స్" ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా చంద్రన్న, గడ్డం సదానందంలు మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదప్రజలకు 10 సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు లేక ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటికీ దూరమయ్యారని, దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు నేటికీ ఉండడానికి సరైన ఇండ్ల స్థలాలు లేక, పక్క గృహాలు నిర్మించుకునే ఆర్థిక స్తోమత లేక అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తెలంగాణ ప్రజలకు ఎన్నో హామీలను ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న హామీల అమలుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూనుకోవాలని కోరారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి, ఇండ్ల నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని,పోడు భూములకు పట్టాలిచ్చి, సాగు హక్కులనూ కల్పించాలని, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ఏడాదికి రూ? 12 వేలు కేటాయించాలని, మహిళల కు, వ్యవసాయ కార్మికు లకు ప్రక టించిన మహా లక్ష్మి, 12 వేల రూపాయల పెన్షన్ ను వెంటనే అమలు చేయాలని, బీడీ కార్మికుల, ఇతర పెన్షనుదారులకు రూ.4016 లు వెంటనే ఇవ్వాలని, అసంఘటిత రంగ కార్మికులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ంవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 22న ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చిందని, ఈ సందర్భంగా హైదరాబాదులో వేలాది మందితో ఇందిరా పార్కు వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి, జిల్లా నాయకులు మైదం పాణి,డివిజన్ సహాయ కార్య దర్శి అర్షం అశోక్, పి.డి.ఎస్.యు.రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నర్సింహారావు, జిల్లా నాయకులు వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్పొరేటర్ పుట్టినరోజు వేడుకలు



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** కాశీబుగ్గ ప్రాంతంలో 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ బుధవారం పుట్టిన రోజు సందర్భంగా కాశీబుగ్గ వ్యాపారవేత్తలు రాజకీయ నాయకులు కార్యకర్తలు అభిమానులు పార్టీలకు అతీతంగా అందరూ కలిసి కేక్ కట్ చేసి పూల బోకె అందించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ వారిని శాలువాతో సన్మానించి పుట్టినరోజును పురస్కరించుకొని వారి నివాసంలో రాంకీ అపార్ట్మెంట్ లో ఘనంగా వేడుకలు నిర్వహించారు,ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ధూపం సంపత్ మాజీ కార్పొరేటర్ యాకూబ్, పెండ్యాల సోని బాబు,చిలువేరు రాజు,రాకేష్ రెడ్డి,చిలువేరు పవన్,తోట బాలరాజు,మార్త ఆంజనేయులు,రాచర్ల శీను, తోట బాలరాజు కిరణ్ నాయక్ కిషోర్, శేషు,పెండ్యాల స్వరాజ్ సింగారం దయాకర్,అడెపు కార్తీక్,పరికరాల వంశీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎమ్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్ర




**తరంగాలు కుత్బుల్లాపూర్** భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో ఐ డి పి ఎల్ చౌరస్తా నుండి కుత్బుల్లాపూర్ మున్సిపల్ గ్రౌండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలు కాలేజీల విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని మల్కాజిగిరి బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ జండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకులు ఒక్కంటి దయాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వరాల మహేష్, జిల్లా కార్యదర్శి జూల సందీప్, అసెంబ్లీ కన్వీనర్ ఆకుల విజయ్, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ శ్యామ్ కిరణ్ రెడ్డి, నాగదీప్ గౌడ్, డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, క్రాంతి యాదవ్, సాయి ప్రకాష్ సీతారామరెడ్డి పాల్గొన్నారు.పలు డివిజన్ల బీజేపీ అధ్యక్షులు పత్తి సతీష్, సాయినాథ్ నేత, కంది శ్రీరాములు మున్సిపల్ అధ్యక్షులు గారు కౌన్సిలర్ కృష్ణారెడ్డి గారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన జిల్లా అధికార ప్రతినిధి నల్ల జయశంకర్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్యక్రమానికి అతిథులు గా జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి అరకాల సుధా, జిల్లా ఎస్టి మోర్చా అధ్యక్షులు కట్టా కుమార్, జిల్లా కార్యదర్శులు భరత సింహారెడ్డి, కేశవ్ యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ జె కె శేఖర్ యాదవ్, కార్పొరేటర్ రావుల శేషగిరి, ఓబీసీ ఉపాధ్యక్షులు శ్రీశైలం యాదవ్ ఓబీసీ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ వర్మ, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ రంగంపేట, కో కన్వీనర్ భాను ప్రసాద్ గౌడ్,కురుమూర్తి, సాయి జైవంత్, వసుంధర, బాబి నీల, లక్ష్మి, వాణి, సుజాత, రచ్చ చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలోని ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ ను బుధవారం రోజు ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంత్ జండగే.ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలో చేస్తున్న చికిత్స పొందుతున్న రోగుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగుల హాజరు రీజిష్టర్ తనిఖీ చేసారు.

# బాచుపల్లి ఎర్రకుంట చెరువును పరిశీలన



**తరంగాలు కుత్బుల్లాపూర్** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి లోని ఎర్రకుంట చెరువును హైడ్రా కమిషనర్ శ్రీ రంగనాథ్, మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్ పరిశీలించారు. అనంతరం బాచుపల్లి స్ప్రింగ్ వాలి కాలనీలో పర్యటించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్ హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కోరారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురి కాకుండా కాంగ్రెస్ శ్రేణులు దృష్టి సారించాలని, ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చే విదంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వ్యవహరించకూడదని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ అన్నారు.

# మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఈతాప రాములు**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు ఈతాప రాములు ఒక ప్రకటనలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలోనే చిన్న సన్నకారు రైతులకు రుణమాఫీ చేసి ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ అమలు చేసి కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి సాధించిన గొప్ప విజయమని అన్నారు.గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తుంటే బిఆర్ పార్టీ బిజెపి పార్టీలు జీర్ణించుకోలేక పోతున్నాయి అని జిల్లా నాయకులు ఈతపరాములు అన్నారు.ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తే వచ్చే సారీ జీరో కావలసి వస్తదని బీఆర్ఎస్,బాధపడుతుంది,సంక్షేమ పథకాల అమలు బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా విఫలమైందని వారన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మేనిఫెస్టోలో పెట్టిన అన్ని సంక్షేమ పథకాలను అమలు చేసిందని,పేద మధ్యతరగతి కుటుంబాల వారికి ఈ పథకాలతో న్యాయం జరిగిందని వారి ఈ సందర్భంగా మాట్లాడారు,రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తారని అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తారని వారు ఈ సందర్భంగా అన్నారు. రాబోయే పంచాయతీ ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# గృహ ప్రవేశానికి హాజరైన కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ నాయకులు

**-ఈ నూతన గృహ భావి తరతరాలుగా నిలిచి పిల్లాపాపలతో సకల సౌభాగ్యాలతో వెలగాలి**



**తరంగాలు /కన్నాయిగూడెం** బుధవారం రోజునా మంత్రివర్యులు సీతక్క గారి ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్ గారి సూచనల మేరకు కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో ముప్పనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు వనపర్తి రమేష్ గారి గృహ ప్రవేశానికి హాజరైనా కన్నాయిగూడెం మండల నాయకులు..ఈ గృహప్రవేశం లో పాల్గొన్నవారు కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు ఎండీ, అఫ్సర్ పాషా, మండల ఇంచార్జి జాడి రాంబాబు,కిసాన్ కాంగ్రేస్ జిల్లా ఉపాధ్యక్షులు అబ్బు రమేష్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కటకం మల్లయ్య, కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు చిదరీ సుమన్,కిసాన్ కాంగ్రేస్ మండల. అధ్యక్షులు తాటి రాజబాబు, ముప్పనపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు దాసరి నర్సింగరావు,కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు వనపర్తి రామయ్య, పాపయ్య,కంచె రమేష్,ముప్పనపల్లి సహాయానిది అధ్యక్షులు అబ్బు సతీష్, కన్నాయిగూడెం మండల ఫర్టిలైజర్ బృందం చిట్టెం శ్రీనివాస్, తాడూరి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు

# రెవిన్యూ చట్టంలో పూర్తి మార్పులు రావాలి

**-అఖిలభారత రైతు కూలిసంఘం జిల్లా నాయకులు ఖాసిం**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** రాష్ట్రంలో ఉన్న రెవెన్యూ భూములకు చాలా పేర్లు ఉన్నాయని భూస్వాముల భూములకి ఒక పేర్లు పేదోళ్ల భూములకి ఒక పేర్లు ఉన్నాయని రైతు కూలి సంఘం అధ్యక్షుడు కాసిం అన్నారు.ఈ పేర్లు పూర్తిగా మార్చేసి అందరికీ రెవిన్యూ పట్టాలు ఇవ్వాలని. గత 75 సంవత్సరాలుగా పేద లు సాగు చేసుకుంటున్నా భూములకి పట్టాలు లేవు అని కొద్దిమందికిఉన్నా భూములు పేర్లు యాస్నామెంటు పట్ట,చాకలి పట్టా,కుమ్మరి పట్టా, మంగలి పట్టా,ఇనాం భూమి పట్టా,ఎస్టీలకు పట్టా,ఎస్సీలకు పట్ట,ఎట్లా వెనకబడ్డ వర్గాలకు అరకోర భూములకు మాత్రమే ఇలాంటి పట్టాలిచ్చి భూములకు వెలివేషన్ లేకుండా వెనుకబడ్డ వర్గాలకు వెనక పడ్డట్టుగానే భూములకు పేర్లు పెట్టిందని ఆ భూములకు కొనుక్కోటానికి అమ్ముకోవడానికి ఎటువంటి ఆధారాలు లేకుండా అవసరము అనుకుంటే మళ్లీ ప్రభుత్వమే తిరిగి తీసుకునేటట్లు చట్టాల్లో మార్పులు తెచ్చారని, ప్రభుత్వం మారినప్పుడల్లా భూములకు భూస్వాములకు ప్రభుత్వాలకు అనుకూలంగా చట్టాల్లో మార్పులు తెచ్చారని, స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచాయి గాని పేద రైతులకి మాత్రం భూములు మీద హక్కులు రాలేదని పూర్తిగా సంపూర్ణంగా వ్యవసాయం చేసే పేద రైతులందరూ కూడా పూర్తిగా రెవిన్యూ రిజిస్ట్రేషన్ భూములకు పట్టాలుఇవ్వాలని, ఒకే భూమి కు ఇన్ని పేర్లు పెట్టడం అంటే మనుషులకు ఎస్సీలు బీసీలు ఎస్టీలు ఓసీలు, ఎస్టీల్లో రకాలు ఉన్నట్లు వెనుకబడ్డ ప్రజల ఏరకంగా విభజించారో భూములు కూడా విభజించి భూమికి వ్యాలివేషన్ తగ్గించారు. అసలు ఈ భూములు ఎవరివి అనేది పరిశీలించాలి.ఉదాహరణకు.గత 100 సంవత్సరాల క్రితంనుంచి ప్రజలకు వ్యవసాయం చేసే స్తోమత లేక సిస్తులు కట్టే లేక భూములను వదిలి దొరలకి భూస్వాములకు అమ్మి బతికారు.అదే భూములను ఫారెస్ట్ వాళ్లు స్వాధీనం చేసుకొని ఈరోజు ఫారెస్ట్ వాళ్లుపట్టాలు ఇస్తున్నారు అసలు ఫారెస్ట్ వాళ్లకు భూములు ఎక్కడ నుంచి వచ్చింది పరిశీలించాలి.ఒకప్పుడు కొనిజర్ల రఘునాథపాలెం ఏన్కూర్ మండలాల్లో సుమారు ముప్పై వేల ఎకరాల అడవి భూములన్ని రెవిన్యూ భూములే స్వతంత్రం పూర్వం ఫారెస్ట్ లోకి మార్చుకున్నారు.అనేది మనం గమనించాలని,అందుకనే భూమి మీద ఆత్మగౌరవంతో పేద రైతులందరూ బతికేటట్లుగా చట్టాల్లో మార్పు తేవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము అట్ల జరిగినప్పుడే భూములు మధ్యలో రైతులు మధ్యలో ఒకే విధానమైన ఆత్మ గౌరవం ఉంటుంది వ్యవసాయదారులందరూ బతుకుతారని ప్రభుత్వం పెద్ద మనసుతోటి ఆలోచించి పట్టాలిచ్చిన భూములకు ఇంకా వేలాది ఎకరాల భూములకు రెవిన్యూ పట్టాలు ఇవ్వాలని, ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఈ భూములే కాకుండా రాష్ట్రంలో లక్షలాదిమంది పోడు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న గిరిజన. ఇతరులు.. పేద రైతులు. ఎస్సీ. బిసి. ఓసి. గిరిజన పేదలు ఉప కులాలు కూడా పోడు భూములు మీద గత 50 సంవత్సరాలుగా జీవిస్తున్నారు. వాళ్ళందరికి కూడా పట్టాలివ్వాలని ఆత్మగౌరవంతోటి బతికేటట్లు ప్రభుత్వం ఏర్పాట్లు చేయాలని ఒక ప్రకటనలు ప్రభుత్వాన్ని కోరుతున్నాం అఖిలభారత రైతు కూలీ సంఘం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా జిల్లా బాద్యుడు ఎస్కె ఖాసిం బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు.

## సింగారం మాజీ సర్పంచ్ బాలలింగయ్యకి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం సింగారం గ్రామ మాజీ సర్పంచ్ వంపు బాల లింగయ్య అనారోగ్యంతో మృతిచెందగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బాల లింగయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వెంట మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

**-ఆత్మకూరు(ఎం)సబ్ఇన్స్పెక్టర్ ఎస్ కృష్ణయ్య**




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో గురువారం రోజున ఆగస్టు15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా తలసేమియ పిల్లల కోసం ఆత్మకూరు (ఎం) పోలీస్ స్టేషన్ దగ్గర మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుంది. నేడు (తేది.15.08.2024 రోజున) ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది. కావున స్వచ్ఛంద రక్తదాతలు ఆత్మకూరు(ఎం)పోలీసు స్టేషన్ ఆవరణలోకి వచ్చి రక్తదానం చేయాలని స్థానిక సబ్ఇన్స్పెక్టర్ ఎస్ కృష్ణయ్య కోరారు.

## బునాది గాని కాల్వలోకి నీటిని విడుదల చేయాలని డిప్యూటీ ఈఈ సునీల్ ప్రసాద్ కి వినతిపత్రం



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో బుధవారం రోజు మాజీ జడ్పీటీసీ సభ్యులు ప్రతికంటం పూర్ణచందర్ రాజు ఆధ్వర్యంలో రైతులు బునాదీ గానీ కాల్వలోకి నీటిని విడుదల చేయాలని డిప్యూటీ ఈఈ సునీల్ ప్రసాద్ ద్వారా ఎస్ఈకీ అందచేయాలని వినతిపత్రం అందజేశారు. వారు సమర్పించిన వినతిపత్రంలోని వివరాలను పత్రికలకు విడుదల చేసిన సమాచారం ప్రకారం మేము ఆత్మకూరు(ఎం)మండల రైతులము. ఈ సంవత్సరం వర్షాలు లేక భూగర్భ జలాలు ఇంకిపోయి పంటలు పండించుకోవడానికి ఇబ్బందిగా ఉంది. చెరువుకుంటలలో నీరు రాలేదు ఇప్పటికి సరిఐన వర్షపాతం నమోదు కాలేదు. గత ప్రభుత్వ హాయంలో మా ప్రాంతానికి బునాది గాని కాలువ మా ఆత్మకూరు(ఎం) మండల పరిధి వరకు త్రవ్వబడి గత సంవత్సరం ట్రాయల్ రన్ కింద నీరు వదిలినారు. ప్రస్తుతం చెరువు కుంటలలో బావులలో నీరు లేక రైతాంగం తల్లడిల్లి పోతున్నారు. దయచేసి అట్టి కాలువకు నీరు వదిలినట్లయితే మా మండలంలోని అన్ని గ్రామాల చెరువు కుంటలు నిండి రైతులు సస్యశ్యామలంగా పంటలను పండించు కుంటారు. కావున తమరు అట్టి కాలువకు మూసీ నీరును గాని గోదావరి జలాలను గాని వదిలి ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాల్సిందిగా కోరుతున్నాము అని వినతిపత్రంలో మాజీ జడ్పీటీసీ ప్రతికంటం పూర్ణచందర్ రాజు మరియు ఆత్మకూరు(ఎం) మండల రైతులు అందచేయడం జరిగింది.


## ఓగ్గు కళాకారుడు కోరే సోమయ్య చతుర్థమ వర్ధంతి



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి కీ., శే., ఒగ్గు కళాకారుడు కోరే సోమయ్య కురుమ చతుర్థమ వర్ధంతి సందర్భంగా వారు శివైఖ్యం పొందిన ప్రాంతంలో ఘనంగా వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి కుమారులు కోడళ్ళు జిల్లా రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు కోరే భిక్షపతి - లక్ష్మీ,బిఆర్ఎస్ మండల నాయకులు కోరే వెంకన్న-పద్మ, యువనాయకుడు కోరే బీరప్ప-సరిత, అల్లుడు కూతురు రైతు సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీశైలం - అలివేలు, మనుమడు కోరే శ్రీకాంత్ మరియు బంధుమిత్రులు పాల్గొని చిత్ర పటానికిపూలమాల వేసి నివాళులర్పించారు.

## డిగ్రీ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**-గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసశర్మ**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, ఖమ్మం లో డిగ్రీ విద్యార్థినులకు "కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్, ఫిజిక్స్, మైక్రో బయాలజీ"లలో బోధన కోసం పార్ట్ టైం ప్రాతిపదికన లెక్చరర్లుగా పనిచేయుటకు ఆసక్తిగల మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీనివాస్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత పోస్ట్-గ్రాడ్యుయేషన్ లో 55 శాతం మార్కులు పొంది ఉండాలని చెప్పారు. పిహెచ్.డి, నెట్, సెట్ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులకు సర్టిఫికెట్ కాపీలను జత చేసి ఈ నెల 16వ తేది సాయంత్రం 4 గంటలలోగా గురుకుల మహిళా డిగ్రీ కళాశాల (ఎస్.బి.సి.ఇ విద్యాసంస్థల క్యాంపస్, కోదాడ క్రాస్ రోడ్ మద్దులపల్లి) ప్రిన్సిపాల్ కార్యాలయంలో అందజేయాలని డాక్టర్ శర్మ తెలిపారు.స్క్రీనింగ్ టెస్ట్, డిమో ద్వారా ఉద్యోగ నియామకం ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఇంకా వివరాలు కావాలి అంటే డాక్టర్ సునీత లెక్చరర్, 95154 35518 ను సంప్రదించవలసిందిగా ప్రిన్సిపాల్ కోరారు.

## రేగళ్లపాడు ప్రజలు దాహం తీర్చిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** సత్తుపల్లి మండలం రేగళ్లపాడు గ్రామం లో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పర్యటించారు.రేగళ్లపాడు గ్రామ ప్రజలు నీళ్ల లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు తెలుసుకొని, ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో హెూప్ మినిస్ట్రీస్ డైరెక్టర్ శామ్యూల్ జాషువా గద్దం వారి సంస్థ ద్వారా రేగళ్లపాడు గ్రామం లో ఈరోజు బోరు వేపించటం జరిగింది. రేగళ్లపాడు గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కి హెూప్ మినిస్ట్రీస్ సంస్థ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీరక్ష హాస్పిటల్ రిహాబిలిటేషన్,వెల్నెస్ సెంటర్ (రిహాబ్ బుద్ధ) ను ప్రారంభించిన మంత్రి తుమ్మల



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే మొట్టమొదటి సారిగా అతిపెద్ద రిహాబిలిటేషన్, వెల్నెస్ సెంటర్ అయినటువంటి( రెహబ్ బుద్ధ) వ్యవసాయ,మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ హైదరాబాదులో మాత్రమే లభ్యం అయ్యే ఇటువంటి అరుదైన వైద్య సేవలను ఖమ్మం జిల్లా ప్రజలకు అందిస్తున్న ప్రముఖ వైద్యులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఖమ్మం జిల్లా పరిసర ప్రాంతాల్లో ఈ రకమైన వైద్య సేవలు కావలసిన వాళ్లు చాలామంది ఉన్నారని, అలాంటివారు ఇప్పుడు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా మన ఖమ్మం లోనే ఆహ్లాదకరమైన ఇంటి వాతావరణం లోనే అరుదైన వైద్య సేవలు పొందవచ్చు అని తెలిపారు.ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు గోంగూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ (రిహాబ్ బుద్ధ) లో ఫిజియోథెరపీ, హాస్పిస్,పెయిన్ మేనేజ్మెంట్, న్యూట్రిషన్, వెల్నెస్ ,శ్వాసకోశ ,లివర్,కిడ్నీ,గుండె, క్యాన్సర్ ,తదితర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నటువంటి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించబడతాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు కమర్తపు మురళి, ఐఎంఏ ప్రెసిడెంట్ కంభంపాటి నారాయణరావు, బొల్లికొండ శ్రీనివాసరావు, ప్రముఖ న్యాయవాది బిచ్చల తిరుమల్ రావు, మోత్కూరి నారాయణరావు,వైద్యులు వై రవీంద్రనాథ్ , బోడేపుడి అజయ్,కిషోర్ బాబు,కూరపాటి ప్రదీప్, పెద్దిరెడ్డి సుధీంద్ర రెడ్డి శ్రీ రక్షా హాస్పిటల్ వైద్యులు,సతీష్ నారాయణ చౌదరి,షేక్ ఏడుకొండలు,మానస,గార్లపాటి వెంకటేష్,బి తేజ్ కుమార్, విమల అంబటి, కాశీ విశ్వనాథ్, సత్యజిత్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు

# సీజనల్ వ్యాధులు ప్రభలకుండా జిల్లా కలెక్టర్లతో చీఫ్ సెక్రటరీ కాన్ఫరెన్స్






**తరంగాలు మేడ్చల్-మల్కాజి గిరి**
రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంత కుమారి ఆదేశించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాదులైన డెంగ్యూ , మలేరియా , చికెన్ గునియా, టైఫాయిడ్ మొదలగు వ్యాధులు ప్రబలకుండా వాటికీ కారణమయ్యే దోమలను నివారించడానికి తరచుగా ఫోగ్గింగ్ చేస్తూ మురికి నీరు నిలువ ఉండకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచాలని , ఆహార పరిశుభ్రత లాంటి జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజల్లో చైతన్యం కలిపించాలని ఈ సందర్భంగా ఇంటింటికి తెలియచేయాలని దానికి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో నమోదైన డెంగ్యూ కేసుల వివరాలను గుర్తించి వాటికీ కావలసిన ప్లేటిలెట్స్ ఎక్కించడానికి తగినంత బ్లడ్ ను నిలువ ఉంచుకోవాలని డెంగ్యూ, వైరల్ జ్వరంతో వచ్చినవారికి ఆయా ఆసుపత్రులలో అత్యవసరమైన వైద్య సదుపాయాలను కలిపిస్తూ అదనంగా కావలసిన మందులు , బెడ్లు , రాపిడ్ టెస్ట్ కిట్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. వ్యాధులు ప్రబలిన ప్రాంతాలలో ఆరోగ్య సిబ్బందిని బృందాలుగా ఏర్పాటుచేసుకుని అదేవిధంగా ప్రతీ పాఠశాలలు , రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లను కూడా తరచుగ సర్వే చేసి అనారోగ్యాంగా ఉన్న వారిని గుర్తించి వారికి వెంటనే వైద్యం అందించాలని నిరంతర పర్యవేక్షణతో సదుపాయాలను కలిపించాలని ప్రివెన్షన్ ఈజ్ బెటర్ థెన్ క్యూర్ అని అన్నారు. ప్రజావాసాలకు దగ్గరలో ఉన్న వీధి కుక్కలు , కోతులను నియంత్రించుటకు తగు చెర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వైద్య అధికారులకు , మునిసిపల్ సిబ్బందికి గ్రామ ప్రాంచాయతి అధికారులకు రోజువారీగా సర్వే నిర్వహించి పల్లెలు పట్టణ ప్రాంతాలలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ అత్యవసర పరిస్థితులను అనుగుణంగా అంబులెన్సులను , మందులను రాపిడ్ టెస్ట్ కిట్లను సిద్ధంగా ఉంచుకోవాలని ఎటువంటి పరిస్థితులనైనా ఎదురుకోవడానికి అందుబాటులో ఉండాలని. అదేవిదంగా ప్రతీ పాఠశాలలు , రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లను సందర్శించి పరిశుభ్రత మరియు ఆహార ఆరోగ్య విషయాలపై ప్రత్యేక మండల అధికారులను నియమించి సర్వే నిర్వహించాలని ఆదేశించారు. దీనికి సంబంధించి అత్యవసరమైన ఆరోగ్య శిబిరాలను ఏర్పాటుచేసి రోజువారీ సమాచారాన్ని అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అదనపు కలెక్టర్ రాధికా గుప్తా , డి ఎం, హెచ్ ఓ రఘునాథ స్వామి, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పతాకావిష్కరణకు హాజరు కావాలని ఆహ్వానం



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఆగస్టు15 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉదయం 8-40 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుంది. కావున ఈ జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమానికి అందరూ సకాలంలో హాజరు కావాలని మండలాభివృద్ధీఅధికారి రాములు నాయక్ తెలిపారు.

## గడ్డమీది ముత్యాలమ్మకు నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదగిరిగుట్ట పట్టణం లోని గుండ్లపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు,మాజీ ఎంపీటీసీ గడ్డమీది ముత్యాలమ్మ అనారోగ్యంతో మృతి చెందగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అంతిమ యాత్రలో పాల్గొని ఆమె మృతదేహనికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో పాటు యాదగిరిగుట్ట మండల కౌన్సిలర్లు, మండల, పట్టణ నాయకులు,తదితరులు ఉన్నారు.

## బునాదీ గానీ కాల్వలోకి నీటిని విడుదల చేయాలని తహసీల్దార్ కి వినతిపత్రం



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో బుధవారం రోజు మాజీ జడ్పీటీసీ సభ్యులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు ఆధ్వర్యంలో రైతులు బునాదీ గానీ కాల్వలోకి నీటిని విడుదల చేయాలని మండల తహసీల్దార్ ద్వారా కలెక్టర్ కి అందచేయాలని వినతిపత్రం అందజేశారు. వారు సమర్పిచిన వినతిపత్రంలోని వివరాలను పత్రికలకు విడుదల చేసిన సమాచారం ప్రకారం మేము ఆత్మకూరు(ఎం)మండల రైతులము. ఈ సంవత్సరం వర్షాలు లేక భూగర్భ జలాలు ఇంకిపోయి వంటలు పండించుకోవడానికి ఇబ్బందిగా ఉంది. చెరువుకుంటలలో నీరు రాలేదు ఇప్పటికి సరియైన వర్షపాతం నమోదు కాలేదు. గత ప్రభుత్వ హాయంలో మా ప్రాంతానికి బునాది గాని కాలువ మా ఆత్మకూరు(ఎం) మండల పరిధి వరకు త్రవ్వబడి గత సంవత్సరం ట్రాయల్ రన్ కింద నీరు వదిలినారు. ప్రస్తుతం చెరువు కుంటలలో బావులలో నీరు లేక రైతాంగం తల్లడిల్లి పోతున్నారు. దయచేసి అట్టి కాలువకు నీరు వదిలినట్లయితే మా మండలంలోని అన్ని గ్రామాల చెరువు కుంటలు నిండి రైతులు సస్యశ్యామలంగా పంటలను పండించు కుంటారు. కావున తమరు అట్టి కాలువకు మూసీ నీరును గాని గోదావరి జలాలను గాని వదిలి ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాల్సిందిగా కోరుతున్నాము అని వినతిపత్రంలో మాజీ జడ్పీటీసీ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు మరియు ఆత్మకూరు(ఎం) మండలం రైతులు అందచేయడం జరిగింది.

## యోగి చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే నాయిని



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
ఇటీవలే మరణించిన పాత్రికేయులు కీ.శే గొట్టేముక్కల యుగేందర్ రెడ్డి (యోగి ),కుమార్తె కీ. శే ఆద్య రెడ్డి చిత్రపటానికి బుదవారం హనుమకొండ,గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో నివాళులు అర్పించిన హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఎంతో అన్యోన్యముగా ఉంటూ,పాత్రికేయ వృత్తి లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన యోగి మరణం చాలా బాధాకరం అని అన్నారు వారి మృతి కి సంతాపం తెలుపుతూ, మౌనం పాటించారు.భవిష్యత్ లో యోగి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.


## నేడు సీఎం సభకు తరలిరండి

### -జిల్లా రైతు సోదరులకు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ పిలుప



**తరంగాలు /ఖమ్మం టౌన్ /**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా ఈనెల 15న రెండు లక్షల వరకు రుణం తీసుకున్న రైతు సోదరుల రుణమాఫీ ప్రక్రియ మొదలు కానుంది. వైరా నియోజకవర్గం వేదికగా జరిగే ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో సీఎం సభకు ఖమ్మం జిల్లాకు చెందిన రైతు సోదరులందరూ అధిక సంఖ్యలో తరలిరావాలని కాంగ్రెస్ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. రైతు సోదరులతో పాటు ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో వ్యాసరచన చిత్రలేఖన పోటీలు



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
హన్మకొండ,కిషన్ పురలోని శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం ఉజ్వల భారత్ కార్యక్రమంలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖన పోటీలను నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సీమ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉండే సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ కార్యక్రమాలు ఉపయోగపడతాయని విద్యార్థులకు చదువుతోపాటు సహపాఠ్య కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నప్పుడే వారి అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్,డైరెక్టర్ శ్రీవిద్య,డీజిఎం చేతన్,ఏజీఎం రాజేశ్వర్ రెడ్డి,కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు, అకాడమిక్ డీన్ ప్రవీణ్,సి బ్యాచ్ ఇన్చార్జి చంద్రకాంత్,విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిర్మల జగ్గారెడ్డి కలిసిన కర్క నాగరాజు



**తరంగాలు హైదరాబాద్**
ఇటీవల తెలంగాణా స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి ని బషీర్ బాగ్ లో ఉన్న వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల భోకేతో శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి,హెచ్.ఏ.ల్ ఎంప్లాయిస్ యూనియన్ ఐ.యన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి కర్క నాగరాజు అనంతరం వారు మాట్లాడుతూ నిర్మల జగ్గారెడ్డి నాయకత్వంలో కార్పొరేషన్ బలోపేతం అవుతుంది అని ఆశభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఏ.ల్ ఎంప్లాయిస్ యూనియన్ ఐ.యన్.టి.యు.సి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి పోలేపల్లి శ్రీకాంత్, కర్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ లో 78వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలకు ఏర్పాట్లు చేసిన జిల్లా అధికారులు.

# ప్రపంచంలో అంత్యంత విలువైనది విద్య మాత్రమే

-నేను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్న...

-ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ముందుకు వస్తున్న క్రెడాయి కీ, దాతలకు ప్రత్యేక అభినందనలు

-బాసీత్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో దుస్తుల పంపిణిలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

ప్రపంచ ధనవంతులైనా చదువుకున్న జ్ఞానీ ముందు చిన్నవారే,చదువుతో అన్ని రంగాల్లో రాణిచాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు బుదవారం హనుమకొండ 4వ డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీ బాసీత్ నగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో హనుమకొండ వాస్తవ్యులు పింగిలి రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఉచితంగా దుస్తువుల (పి టి డ్రెస్ లు) పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు దుస్తువుల పంపిణి చేశారు.స్థానిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు మొదటగా విద్యార్థులు తమ కరతాల ధ్వనుల నడుమ అపూర్వ స్వాగతం పలికారు,పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు అందరూ చదువు పై శ్రద్ధ వహించాలని,ప్రధానంగా 10వ తరగతి అనంతరం విద్యార్థి జీవిత మలుపుకు కీలకంగా ఉండే తరుణం కాబట్టి విద్యార్థుల భవిష్యత్ పై తల్లితండ్రుల కన్నా ఉపాధ్యాయుల ప్రభావం చాలా ఉంటుందని విద్యార్థుల అభ్యున్నతికి కీలక భూమిక పోషించాలని కోరారు. జీవితంలో ఎన్ని అవంతరాలు ఉన్న చదువు పై ప్రత్యేక ద్రుష్టి సారించాలని అన్నారు.పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వంతో పాటుగా దాతల రూపంలో కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు.గతంలో కూడా పాఠశాల అభివృద్ధి కొరకు క్రెడాయి అసోసియేషన్ వారు పలు నిర్మాణాలు చేపట్టడం పట్ల ఎమ్మెల్యే వారిని అభినందించారు.పాఠశాల మౌళిక వసతులు,అభివృద్ధికి కావాల్సిన నిధులు కల్పిస్తానని, తక్షణ అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే నిధుల నుంచి 3లక్షలు నిధులు మాజూరు చేస్తున్నాని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆగస్టు 22 న ఛలో హైదరాబాద్

-ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ

సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రన్న



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రన్న,గడ్డం సదానందంలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం ఖిలా వరంగల్ పడమరకోట చమాన్ లోని అమరవీరుల స్తూపం వద్ద సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో “కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 22న చలో హైదరాబాద్” కార్యక్రమం “వాల్ పోస్టర్స్” ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా చంద్రన్న, గడ్డం సదానందంలు మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదప్రజలకు 10 సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు లేక ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటికీ దూరమయ్యారని, దళిత, గిరిజన, బడుగు,బలహీన వర్గాల ప్రజలకు నేటికీ ఉండడానికి సరైన ఇండ్ల స్థలాలు లేక,పక్క గృహాలు నిర్మించుకునే ఆర్థిక స్తోమత లేక అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తెలంగాణ ప్రజలకు ఎన్నో హామీలను ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న హామీల అమలుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూనుకోవాలని కోరారు.తక్షణమే ప్రభుత్వం స్పందించి అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి, ఇండ్ల నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని,పోడు భూములకు పట్టాలిచ్చి,సాగు హక్కులనూ కల్పించాలని,ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ఏడాదికి రూ.12 వేలు కేటాయించాలని,మహిళల కు, వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన మహాలక్ష్మి 12 వేల రూపాయల పెన్షన్ ను వెంటనే అమలు చేయాలని,బీడీ కార్మికుల,ఇతర పెన్షనుదారులకు రూ.4016 లు వెంటనే ఇవ్వాలని,అసంఘటిత రంగ కార్మికులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 22న ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చిందని ఈ సందర్భంగా హైదరాబాదులో వేలాది మందితో ఇందిరా పార్కు వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి, జిల్లా నాయకులు మైదం పాణి,డివిజన్ సహాయ కార్య దర్శి అర్షం అశోక్,పి.డి.ఎస్.యు.రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నర్సింహారావు, జిల్లా నాయకులు వంశీ తదితరులు పాల్గొన్నా రు.

# మహేశ్వరం ప్రభుత్వ ఆస్పత్రికి కేఎల్ఆర్ చేయూత

-మౌలిక వసతల కల్పనకు సత్వర సహాయం.

-వైద్యసిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలి వారం రోజులకు ఒకసారి దావాఖానా పరిశీలిస్తా.. కేఎల్ఆర్



వారం రోజులకు ఒకసారి మహేశ్వరం ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలిస్తానని కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మహేశ్వరం పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో పేదలకు అందుతున్న చికిత్స వివరాలను తెలుసుకున్నారు. ఆస్పత్రిలో శస్త్ర చికిత్స చేయాలంటే కొన్ని మౌలిక వసతులు కల్పించాలని ఆస్పత్రి వైద్యుడు సిద్దిక్ కోరారు. దీంతో స్పందించిన కేఎల్ఆర్... హస్పిటల్ కు అవసరమైన కనీస వసతులను వెంటనే తన ట్రస్ట్ ద్వారా కల్పిస్తానని హామీ ఇచ్చారు. అమెజన్ కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి మెరుగైన పరికరాలు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు కేఎల్ఆర్. అనంతరం రోగులకు అందుతున్న చికిత్స వివరాలను తెలుసుకున్నారు. ప్రభుత్వం ఆధునీకరించిన వైద్య పరికరాలను పరిశీలించారు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. దావాఖానాలో అన్ని వసతులు ఏర్పడి మంచి చికిత్సలు అందే వరకు వారంలో ఒకరోజు వస్తానని హామీ ఇచ్చారు. ఆస్పత్రి దగ్గర ఓ మహిళ తన పిల్లల చదువులు, ఇబ్బందులను కేఎల్ఆర్ కు వివరించటంతో ప్రైవేటు ఉద్యోగంతోపాటు పిల్లల చదువులకు అయ్యే ఖర్చును భరిస్తానని మానవత్వం చాటుకున్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘుమారెడ్డి, బి. మల్లేష్ యాదవ్, ప్రశాంత్ రెడ్డి, కూన యాదయ్య, రాజు నాయక్, పాండ్ నాయక్, రాఘవేందర్ రెడ్డి, విఠల్ నాయక్, అల్లె కుమార్, డి శ్రీనివాస్ రెడ్డి, కే.రాములు, మహేందర్ రెడ్డి సహా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇటీవల మరణించిన బాలనర్స్ కుటుంబానికి ఆర్థిక సహాయం

-అందచేసిన తాజామాజీ ఎంపిటిసి బుడిగే రేణుక పెంటయ్య




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో ఇటీవల కీసర బాలనర్స్ అనారోగ్యంతో మరణించినారు. వారి కుటుంబానికి రఘునాథపురం తాజామాజీ ఎంపిటిసి బుడిగే రేణుక పెంటయ్యగౌడ్ 5000/-ల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగినది.

## ఆగస్టు 15 పొంగులేటి కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

-ఖమ్మం, పాలేరు నియోజకవర్గ నాయకులకు ఆహ్వానం

-ఖమ్మం క్యాంపు కార్యాలయంలో జెండా ఎగురవేయనున్న ఎంపీ ఆర్ఆర్ఆర్





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

ఆగస్టు 15స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం, కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో వేడుకలను నిర్వహిస్తున్నట్లు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఉదయం 8గంటలకు జెండా వందనం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో జరిగే వేడుకల్లో ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి జెండా ఎగురవేస్తారని తెలిపారు. కావున ఖమ్మం, పాలేరు నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని దయాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# నేడు సీఎం సభకు తరలిరండి

-పాలేరు నియోజకవర్గ రైతు సోదరులకు పిలుపు

-కుసుమంచి మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ నాయకులు సురభి నాయక్



**తరంగాలు/పాలేరు ఆర్సీ:-**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా ఈనెల 15న రెండు లక్షల వరకు రుణం తీసుకున్న రైతు సోదరుల రుణమాఫీ ప్రక్రియ మొదలు కానుంది. వైరా నియోజకవర్గం వేదికగా జరిగే ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో సీఎం సభకు పాలేరు నియోజకవర్గానికి చెందిన రైతు సోదరులందరూ అధిక సంఖ్యలో తరలిరావాలని కూసుమంచి మండల ఎస్టీ సెల్ కాంగ్రెస్ నాయకులు ధరావత్ సురభి నాయక్ పిలుపునిచ్చారు. రైతు సోదరులతో పాటు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సురభి నాయక్ కోరారు.

# రాష్ట్ర నికి సంక్షేమ శాఖ మంత్రి ని వెంటనే నియమించాలి

-టీ ఎస్ ఎస్ ఎ, రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కూరెళ్ళ మహేశ్.
-సంక్షేమ వసతి గృహాల సమస్యలను పరిష్కరించాలి
-పెండింగ్ మెస్ బిల్లు వెంటనే విడుదల చెయ్యాలి.
-వసతి గృహ విద్యార్థులను ఆదుకోవాలి.



**తరంగాలు /హైదరాబాద్ సిటీ**
/టీఎస్ఎస్ఎ,రాష్ట్రకార్యాలయంలో సంక్షేమ హాస్టల్స్ పై జరుగుతున్న ఏసీబీ దాడులను ఉద్దేశించి టిఎస్ఎస్ఏ వ్యవస్థాపక అధ్యక్షులు కూరెళ్ళ మహేష్ కుమార్ మాట్లాడుతూ ,నిన్న పలు హాస్టల్స్ పై జరుగుతున్నటువంటి ఏసీబీ దాడులను స్వాగతిస్తూ అదేవిధంగా హాస్టల్లో నెలకొన్న సమస్యలను ,రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ,డిమాండ్ చేస్తూ గత ప్రభుత్వం గడచిన నాలుగు సంవత్సరాల నుండి స్కాలర్షిప్లు ,మెస్ చార్జిలు పెంచకుండా ఇవ్వవలసిన ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసింది. నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన 10 నెలల కాలం నుండి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. దాని ఫలితమే నేడు విద్యార్థులు అనేక రకాలుగా ఇబ్బందులను ఎదుర్కొంటూ, మౌలిక సదుపాయాలు లేకపోవడం వలన అనారోగ్యానికి ,గురవుతు ఫుడ్ పాయిజనింగ్ ,వల్ల చనిపోతున్నారు కావున తక్షణమే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ,రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పెండింగ్లో ఉన్న బడ్జెట్ను వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు నిర్మించి లక్షలాది మందితో సెక్రటేరియట్ ముట్టడి చేస్తామని ,టీఎస్ఎస్ఎ, రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ డిమాండ్ చేస్తుంది. అదేవిధంగా తక్షణమే విద్యాశాఖ మంత్రిని మరియు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో TSSA రాష్ట్ర ఉపాధ్యక్షులు గంధమల్ల శ్రీనివాస్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గార. సతీష్ ,రాష్ట్ర కోశాధికారి నారాయణ నాయక్ ,గ్రేటర్ హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ యన్నమల్ల ప్రవీణ్ కుమార్ , మత్స గిరి , శివ , విప్లవ ,తదితరులు పాల్గొనడం జరిగింది.

# విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ




**శేరిలింగంపల్లి తరంగాలు**
శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆయా డివిజన్ల లో నెలకొన్న విద్యుత్ సమస్యలు వాటి పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యల పై చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనుల పై వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కార్యలయంలో విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సమీక్షా సమావేశం జరిపారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు మాట్లాడుతూ ప్రజాఅవసరాల కొరకు ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేయడానికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే గాంధీ ని కలిసి కోరడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రజాఅవసరాల దృష్ట్యా కొత్త సబ్ స్టేషన్ లు త్వరితగతిన ఏర్పాటు చేయాలని అవసరమైన చోట స్థల సేకరణకొరకు నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని , సబ్ స్టేషన్ల ఏర్పాటు ప్రతిపాదనలు తీసుకువస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కలెక్టర్ గార్ల దృష్టికి తీసుకువెళ్లి స్థలం ఇప్పించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు తెలియచేసారు. త్వరితగతిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని , త్వరలోనే సబ్ స్టేషన్ లు నిర్మించి ప్రజలకు నాణ్యమైన నిరంతరాయంగా విద్యుత్ సరఫరాను అందియడమే ధ్యేయంగా పనిచేయాలని ఎమ్మెల్యే గాంధీ గారు తెలియచేసారు.విద్యుత్ సరఫరాకు సంబంధించి అవాంతరాలు లేకుండా శేరిలింగంపల్లి నియోజకవర్గం లో విద్యుత్ సరఫరా జరగడానికి పూర్తి చర్యలు తీసుకోవడం జరుగుంతుందని దీనికి విద్యుత్ శాఖ నుండి పూర్తి సహకారం అందించాల్సిన అవసరం ఉందని తెలియజేసారు,వివిధ ప్రాంతాలలో శితిలవస్థకు చేరుకున్న కరెంట్ పోల్స్ ను తొలగించి వాటి స్థానంలో నూతన కరెంట్ పోల్స్ ను ఏర్పాటు చేయాలని, బస్తిలలో అవసరం ఉన్న చోట్ల త్రీఫేస్ కన్వర్షన్ తీగలను ఏర్పాటు చేయాలని, కొన్ని చోట్ల ప్రమాదకరంగా ఇండ్లపై నుండి వెళ్లిన విద్యుత్ వైర్లను తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, ప్రమాదకరంగా రోడ్డు పై ఉన్న ట్రాన్స్ఫార్మర్లను తీసి వేసి ప్రత్యామమైన ఏర్పాటు చేయాలని మరియు ట్రాన్స్ఫార్మర్ కొరకు ఏర్పాటు చేసిన దిమ్మెలు శితిలవస్థలో ఉన్న దిమ్మే ల స్థానంలో నూతనంగా పిల్లర్లు ఏర్పాటు చేసి ట్రాన్స్ఫార్మర్లను అమర్చాలని , రక్షణ చర్యలను చేపట్టాలని ,వర్షకాలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఆయా డివిజన్ల పరిధిలో ఎటువంటి విద్యుత్ సమస్యలు ,అవసరం ఉన్న చోట మరిన్ని విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టాలని , ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు, సింగిల్ ఫేస్, 3 ఫేస్ వంటి సమస్యలు , కరెంట్ స్తంభాల స్థాన భ్రంశం,ఎక్కడైనా వేలాడే కరెంట్ తీగల సమస్యలు సత్వరమే పరిష్కరించి ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపించాలని ఎమ్మెల్యే గాంధీ గారు అధికారులకు తెలియచేశారు. అదేవిధంగా పెరుగుతున్న కాలనీ లు, పెరుగుతున్న నివాస ప్రాంతాలు పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని స్థానికుల అవసరాలు తీర్చే విధంగా మెరుగైన, మన్నిక గల విద్యుత్ సదుపాయాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. పేదవాడలో కరెంట్ మీటర్లు ఇవ్వడం కానీ అవసరం ఉన్న చోట ట్రాన్సఫార్మర్లు అమర్చడం విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేయడం తో పాటు వేలాడుతున్న వైర్లు సరిచేయడం ద్వారా ప్రమాదాలనుండి దూరంగా ఉండడం వంటి చర్యలు తీసుకోవడం తో పాటు లో వోల్టేజ్ సమస్యలు విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే గాంధీ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు ఎస్ ఈ వెంకన్న , కొండపూర్ డి ఈ గర్తమంత్ రెడ్డి,గచ్చిబౌలి డి ఈ రవి కుమార్, కొండాపూర్ ఎడిఈ కమలాకర్ రెడ్డి, చందానగర్ ఎడిఈ శ్యామ్ ప్రసాద్, నల్లగండ్ల ఎఈ వెంకటరమణ రెడ్డి,అల్లపూర్ ఎఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్ మైండ్ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**మహేశ్వరం నియోజకవర్గం తరంగాలు**
ఎల్బినగర్ నియోజకవర్గం వనస్థలిపురం భూలక్ష్మి నగర్ లో గల మాస్టర్ మైండ్ పాఠశాలలో ప్రిన్సిపాల్ రమారెడ్డి ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరిగాయి. పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు వివిధ వేషధారణలు ధరించి ఆటపాటలతో అందరినీ అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రమారెడ్డి మాట్లాడుతూ ఎందరో మహానుభావులు, త్యాగమూర్తులు పోరాటం చేసి దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చారని వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్తామని, పాఠశాల యాజమాన్యం తరఫున అందరికీ 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ మైండ్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.





## జనగామ జిల్లా కేంద్రంలో జాతీయ జెండా ఎగురవేయనున్న ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
జనగామ జిల్లాలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జాతీయ జెండాను ఎగురవేయనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.రేపు జనగామ జిల్లాలోని ధర్మకంచ మినీ స్టేడియంలో జరగబోయే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు.

## 78 వ స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసి ఎమ్మెల్యే గాంధీ



78 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ భారత దేశ ,తెలంగాణ రాష్ట్ర ,శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ ,ప్రజా ప్రతినిధులకు, గౌరవ కార్పొరేటర్లకు అధికారులకు, అనాధికారులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు , కార్యకర్తలకు,వార్డ్ మెంబర్లకు,ఏరియా కమిటీ ప్రతినిధులకు, ఉద్యమకారులకు, పాత్రికేయ మిత్రులకు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులకు ,కాంగ్రెస్ పార్టీ శ్రేయభిలాషులకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, కాలనీల అసోసియేషన్ సభ్యులకు, కాలనీ వాసులకు 78 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ భారత దేశ ,తెలంగాణ రాష్ట్ర , శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, అనాధికారులకు,పాత్రికేయ మిత్రులకు 78 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత జాతి స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేందుకు పోరాడిన త్యాగధనులందరికీ జోహార్లు అర్పించారు. ప్రజాభివృద్దే కేంద్ర బిందువుగా, ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారం దిశగా సీఎం రెంవత్ రెడ్డి సుపరిపాలన సాగిస్తున్నారు అని ,అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కే దక్కుతుందని ,ప్రతి సంక్షేమ పథకం పేదవారికి చేరినప్పుడే నిజమైన స్వాతంత్రంఅని . ప్రభుత్వ పథకాలను తీసుకువచ్చే ముందు పేద ప్రజలను గుర్తుకు తెచ్చుకోవాలని మహాత్మాగాంధీ చెప్పారు.అని ఎమ్మెల్యే గాంధీ గారు పేర్కొనడం జరిగినది ,యువత మంచి స్ఫూర్తిదాయకమైన ఆలోచనలతో ,గొప్ప గొప్ప లక్ష్యాలతో ముందుకువచ్చి దేశ ,రాష్ట్ర ,ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములు కావాలని యువతకు పిలుపునివ్వడం జరిగినది ,ప్రజా పాలన దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే గాంధీ చెప్పడం జరిగినది. ఎందరో మహానుభావుల త్యాగపలం స్వతంత్ర భారతం అని , మహానియులను స్మరించుకోవడం మన విధి అని, ఈ నెల ఆగస్ట్ 15 న ప్రతి ఇంటిపైన త్రివర్ణ పతాకం ఎగురవేసి సంబరాలను అంగరంగ వైభవంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. అదేవిధంగా ఇంటి ఇంటింటా జాతీయ పతాకాన్ని ఎగురావేసి, స్వతంత్ర భారత కీర్తిని నలుదిశలా చాటాలని, అన్నారు. స్వతంత్ర పోరాట యోధులను స్మరిస్తూ, వారి స్ఫూర్తిని ముందుకు తీసుకోని వెళ్లాలని కోరారు. సంక్షేమం, అభివృద్ధి దిశగా మన భారత దేశం అడుగులు వెయ్యటంలో ప్రతి భారతీయుని పాత్ర ఉండాలని అన్నారు. ఏ దేశమేగిన, ఎందు కాలిడిన పొగడరా నీ తల్లి భూమి భారతిని అనే విషయాన్నీ ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకొని భారతదేశ ఖ్యాతిని పెంచాలని కోరారు. సర్వమత సమ్మేళనంగా ముందుకు భారతీయులు కదిలి, దేశ అభివృద్ధికి తోడ్పాడాలని ఎమ్మెల్యే గాంధీ కోరారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్,జీహెచ్ఎంసీ కమిషనర్ అమ్రపాలికి మేయర్ వినతి పత్రం

-వినాయక చవితి సందర్భంగా సీసీ రోడ్లు వేయాలని కోరిన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి





**మహేశ్వరం నియోజకవర్గం తరంగాలు**
వినాయక చవితి సందర్భంగా బాలాపూర్ నుండి చాంద్రాయణగుట్ట మీదుగా బాలాపూర్ వినాయకుడు కొలువుదీరనున్న నేపథ్యంలో ఆ రోడ్డు అస్తవ్యస్తంగా, గుంతల మయంగా ఉండడంతో బుధవారం హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు జీహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి ని కలిసి వినతి పత్రం అందజేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. గతంలో మరమ్మతులు చేపట్టినా, వర్షాల వల్ల రహదారి గుంతలమయంగా మారుతోంది కాబట్టి బీటి రోడ్డుకు బదులుగా సిసి రోడ్లు ఏర్పాటు చేసినట్లయితే శాశ్వత పరిష్కారం అందుతుంది అని లేఖలో తెలిపారు.

## రాష్ట్ర చరిత్రలో
# నూతన అధ్యాయం

**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భుజ్యా నాయక్**

**-సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనపై హర్షం**



బాలానగర్ తరంగాలు
ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అమెరికా, దక్షణ కొరియా పర్యటనలో భాగంగా రూ. 31,532 కోట్ల రూపాయల పెట్టబడులతో పాటు 30 వేల 750 ఉద్యోగ కల్పనకు సంబంధించిన ఒప్పందాలను పూర్తి చేసుకొని రాష్ట్రానికి తిరిగి విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సింగిల్ విండో డైరెక్టర్ భుజ్యా నాయక్ హర్షం వ్యక్తం చేశారు. బుదవారం ఆయన ముచ్చటించారు. ఈ సందర్భంగా భుజ్యా నాయక్ మాట్లాడుతూ ప్రపంచానికి నవ తెలంగాణను సీఎం రేవంత్ రెడ్డి సమర్థవంతంగా ప్రదర్శించారని, తెలంగాణ రాష్ట్ర చరిత్రలో నూతన అధ్యాయం మొదలైందన్నారు. హైదరాబాద్‌ను 4.0 సిటీ గా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రాజెక్టులకు విశేష స్పందన లభించిందని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రిక్ వెహికల్స్, డేటా సెంటర్లు, ఐటి ఎలక్ట్రానిక్స్ వంటి రంగాలలో ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి అనేక కంపెనీలు ఆసక్తిని వ్యక్తం చేశాయని భుజ్యా నాయక్ అన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీజేవైఎం ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్ర

**-ముఖ్యఅతిథిలుగా మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ జిల్లా కన్వినర్ మల్లారెడ్డి**

**-కుత్బుల్లాపూంభారత్ దేశానికి సేవ చేసిన 7వ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం.**



శేరిలింగంపల్లి తరంగాలు
కర్ణాటక రాష్ట్రం శ్రీపరంబుదూర్ నుండి దేశ రాజధాని ఢిల్లీ వరకు చేపట్టిన 33వ రాజీవ్ సద్భావన యాత్రను శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ ఘనాస్వాగతం పలికారు. 13వ తేదీ సాయంత్రం సంగారెడ్డి మీదుగా గౌరవ చైర్మన్ శ్రీమతి.నిర్మల జగ్గారెడ్డి నేతృత్వంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చేరుకున్న యాత్ర సందర్భంగా వారికి ఘనంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు ఆగస్ట్ 20వ తేదీన స్వర్గీయ రాజీవ్ గాంధీ 80వ జయంతి పురస్కరించుకుని 33వ రాజీవ్ సద్భావన యాత్రను కర్ణాటక రాష్ట్ర కెపిసిసి లేబర్ సెల్ చైర్మన్ శ్రీ.దొరై ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన శ్రీపరంబుదూర్ లో ప్రారంభమై దేశ రాజధాని ఢిల్లీ వరకు చేపట్టే రాజీవ్ జ్యోతి యాత్రను తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి ఆదేశాల మేరకు 13వ తేదీ సాయంత్రం సంగారెడ్డి మీదుగా చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి నేతృత్వంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చేరుకున్న యాత్ర సందర్భంగా వారికి ఘనంగా స్వాగతం పలికి రాత్రికి బస ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం అల్పాహారం అనంతరం శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ గాంధీభవన్ కు ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు ఈరోజు దేశ ఆర్థిక వ్యవస్థ నిలదొక్కుకుని నేడు ప్రపంచ దేశాలకు పోటీ ఇచ్చే స్థానంలో ఉందని,భారత మాజీ ప్రధానమంత్రి శ్రీ.రాజీవ్ గాంధీ దేశానికీ చేసిన సేవలను ప్రతి ఒక్కరు గుర్తుచేసుకోవలని,ఈరోజు ఐటిలో హైదరాబాద్ నిలబడడానికి ముఖ్యకారకులు రాజీవ్ గాంధీ తీసుకువచ్చిన సంస్కరణలే అని గుర్తుచేశారు,మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ హత్య తరువాత ,రాజీవ్ గాంధీ 40 సంవత్సరాల వయస్సులో భారతదేశానికి అత్యంత పిన్న వయస్కుడైన ప్రధానమంత్రి అయ్యాడని,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా వారు చేసిన సేవలు ఈరోజు యువతకు ఎంతో మార్గదర్శనంగా నిలుస్తూ రాజకీయాలో రణించేలా చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జి.హెచ్.ఎం.సి లేబర్ సెల్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి,వీరేందర్ గౌడ్,కృష్ణ ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి, నవీన్ రెడ్డి,పట్వారీ శశిధర్, అల్వాల్ భాస్కర్, అక్తర్ సింగ్, పద్మ రావు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌందర్యరాజన్, సల్మాన్, హనీఫ్, జంగయ్య, శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి అర్బన్ జిల్లా పార్టీ ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మలకాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్

రంగారెడ్డి తరంగాలు
"దేశ విభజన గాయాల" 'స్మారక దినం' పేరుతో భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి అర్బన్ జిల్లా పార్టీ ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మలకాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్. హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ..దాశరధి రంగాచార్య రాసిన కవితలను గుర్తు చేశారు. ఈరోజు మనం మువ్వన్నెల జెండా ఎగురవేసి జరుపుకుంటున్న సంబరాల వెనుక ఎంతో విషాదం ఉంది. ఎంతోమంది త్యాగం ఉంది. తెగిపడిన నరకంఠాలు ఉన్నాయి. లక్షలాదిమంది భరతమాత ముద్దుబిడ్డలు జైల్లో ఉన్నారు ఉరికంబాలు ఎక్కారు. దేశ విభజన సమయంలో మన జాతి ఊచకోతకు గురైంది. పంజాబ్ కి శవాల గుట్టలతో రైళ్ళు వచ్చాయి. వాటిని తలుచుకుంటే దుఃఖం వస్తుంది. మనుషులు అంత నీచంగా ఉంటారా అనిపిస్తుంది. 77 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఇంకా అభద్రత మనల్ని వెంటాడుతుంది ఇది వాంఛనీయం కాదు. మోడీ బలహీనపడితే ఈ దేశం బలహీన పడుతుందని ప్రజలంతా భావిస్తున్నారు. ఎన్నికల తర్వాత చాలామంది ఇంకా బలం ఇవ్వాల్సి ఉండే అని బాధపడుతున్నారు.ప్రపంచంలో భారత దేశానికి గొప్ప స్థానం తీసుకొచ్చిన వ్యక్తి మోదీ దానిని కొనసాగించాల్సిన అవసరం ఉంది. ఇంకా కొన్ని చట్టాలు తీసుకొచ్చినప్పుడు మాత్రమే ఇప్పుడున్న అభద్రత పోతుంది. పార్లమెంటులో జరుగుతున్న పరిణామాలను చూసి మేధావులు, సంఘసంస్కర్తలు బాధపడుతున్నారు. స్వాతంత్రోద్యమంలో కొన్ని సంఘటనలు చెబితే రక్తం మరుగుతుంది. జలియన్ వాలా బాగ్ లో వందల మందిని జనరల్ డయ్యర్ కాల్చి చంపితే




దానిని చూసిన 11 సంవత్సరాల వయసున్న భగత్ సింగ్ ఆయను చంపేందుకు శపథం పునారు. చివరికి ఉరి తీసే సమయంలో మీ ఆఖరి కోరిక ఏంటి అంటే.. ఉరికంబం మీద నిలబడి ఊహాగానం చేసేదఆ ఊహల ఊయలలో మరో జగత్తు వీక్షించెద అని చెప్పిన మహనీయులు భగత్ సింగ్ సుఖ్దేవ్ ఆజాద్ చంద్రశేఖర్. నా దేశం దాస్య శృంఖలాల నుండి విముక్తి అయిన తర్వాత దేశంలో బేధభావాలు ఉండొద్దు, ఆకలి కేకలు ఉండొద్దు, అంతరాలు లేని గొప్ప సమాజం నిర్మాణం అవుతుందని భావించారు కాబట్టే ప్రాణ త్యాగాలు చేశారు, అండమాన్ జైలులో మగ్గారు. అప్పీజ్మెంట్ పాలసీలు ఎందుకు అని భారతజాతి కొన్ని పార్టీలను ప్రశ్నిస్తుంది. హింసకు తావులేని ఎదుటివారిని గౌరవించే జాతి భరతదేశం. దేశ విభజన సమయంలో పక్క దేశంలో వేరే జాతి వారు మనవారిని చంపుతున్నారు అని తెలిసిన ఇక్కడ ఉన్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోని జాతి మనది. ప్రపంచంలో ప్రశాంతంగా ఉన్న దేశం భారతదేశం ఒకటే. ఇరాక్ ఇరాన్ సిరియా పాకిస్తాన్లో జరుగుతున్న రక్తపాతాన్ని చూస్తున్నాం. ఉన్మాదానికి విచక్షణ ఉండదు అమాయకులను కూడా బలి తీసుకుంటుంది. దేశంలో ఉన్న ప్రతి ఒక్క జాతి వారిని సమానంగా చూస్తున్నారు. అందరినీ అభివృద్ధిలో భాగస్వామ్యులను చేస్తున్నాము. స్వతంత్ర వేడుకలంటే సంబరాలు మాత్రమే కాదు జరిగిన గాయం అని కూడా గుర్తు చేసుకోవాలి. నిజం నిరంకుశత్వాన్ని మర్చిపోలేం. దేశంతో పోలిస్తే తెలంగాణ చరిత్ర అంతా రక్తమయం త్యాగాలమయం. ప్రశాంత భారతదేశ కోసం మనమంతా ఉమ్మడిగా ఒక్కతాటిపై లేకపోతే ఏం జరుగుతుందో ఆలోచన చేసుకోవాల్సిన అక్కరు ఉంది. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న సంఘటనను చూసి మనం కనువిప్పు చేసుకోవాలి. ఐక్యంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నానుఅని తెలిపారు.

## దీపాంజలి స్కూల్ ఫర్ ఎక్సెల్లెన్స్ ఇన్ కూచిపూడి వారు నిర్వహించిన హర్ ఘర్ తిరంగా

**-చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్**





శేరిలింగంపల్లి తరంగాలు
ఆధ్వర్యంలో నృత్యాలతో, డప్పు కాళాకారుల నృత్యాలతో ఎంతో ఘనంగా నిర్వహించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారితో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం అందరూ ముందుకు వస్తూ మన దేశ ఖ్యాతిని పెంచే విధంగా స్వచ్ఛందంగా నిర్వహించడం చాలా గర్వంగా ఉందన్నారు, వికసిత్ భారత్ వైపుగా పరుగులు పెడుతున్న మన దేశ ప్రగతిలో అభివృద్ధిలో మనం కూడా భాగం కావాలని పిలుపునిచ్చారు, మన దేశ స్వాతంత్రం కోసం పోరాడిన ఎందరో మహానుభావుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం కొనసాగించాలని ఆకాంక్షించారు.భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో ఐడిపిల్ చౌరస్తా నుండి కుత్బుల్లాపూర్ మున్సిపల్ గ్రౌండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలు కాలేజీల విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని మల్కాజిగిరి బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ జండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకులు ఒక్కంటి దయాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వరాల మహేష్, జిల్లా కార్యదర్శి జూల సందీప్, అసెంబ్లీ కన్వీనర్ ఆకుల విజయ్, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ శ్యామ్ కిరణ్ రెడ్డి, నాగదీప్ గౌడ్, డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, క్రాంతి యాదవ్, సాయి ప్రకాష్ సీతారామరెడ్డి పాల్గొన్నారు.

# వివాహానికి హాజరుకావాలని కేసీఆర్ కు ఆహ్వానం



బాలానగర్ తరంగాలు
తెలంగాణ రాష్ట్ర మాజీ గిరిజన కార్పొరేషన్ చైర్మన్ రామావత్ వాల్యా నాయక్ కుమారుడు అరుణ్ కుమార్ నాయక్ వివాహానికి హాజరుకావాలని తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. బుధవారం ఈ మేరకు ఎర్రవెల్లిలోని కెసిఆర్ వ్యవసాయ క్షేత్రంలో మర్యాదాపుర్వకంగా కలిసి తన కుమారుడు అరుణ్ కుమార్ వివాహ వేడుకాకు రావాల్సిందిగా కుటుంబసభ్యులతో కలిసి ఆహ్వానించినట్లు వాల్యా నాయక్ వెల్లడించారు. వివాహ ఆహ్వానానికి రావడానికి కెసిఆర్ సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిపారు.

## బిజినెస్

# ఎన్పీసీఐ నుంచి విడిపోయిన భీమ్.. సీఈఓగా లలితా నటరాజ్..!

## ఎట్టకేలకు భారత్‌లో గూగుల్ పిక్సెల్ 9 సిరీస్ లాంచ్.. ధర ఎంతంటే..?



భారతదేశంలో స్మార్ట్ ఫోన్ ప్రియులు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న గూగుల్ పిక్సెల్ 9 ఫోన్ గురించి ఇటీవల ఓ ఆసక్తికర అప్‌డేట్ వచ్చింది. గూగుల్ కంపెనీ పిక్సెల్ 9 సిరీస్‌ను అధికారికంగా భారతదేశంలో రిలీజ్ ఈసారి కంపెనీ తన ఫ్లాగ్‌షిప్ పిక్సెల్ సిరీస్‌లో మూడు మోడళ్లను ప్రకటించింది. ఇవి పిక్సెల్ 9, పిక్సెల్ 9 ప్రో, పిక్సెల్ 9 ప్రో ఎక్స్‌ఎల్. మోడల్‌ను బట్టి ఈ ఫోన్లు ప్రత్యేక ఫీచర్లతో వినియోగదారులను ఆకట్టుకుంటాయని గూగుల్ ప్రతినిధులు చెబుతున్నారు. భారత్‌లో గూగుల్ పిక్సెల్ 9 సిరీస్ లాంచ్‌తో యాపిల్ ఐఫోన్లకు గట్టి పోటీ ఉంటుందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో గూగుల్ పిక్సెల్ 9 సిరీస్ ధరలపై ఓ లుక్కేద్దాం. పిక్సెల్ 9 ప్రో ఎక్స్‌ఎల్ టాప్-ఎండ్ మోడల్‌తో వినియోగదారులకు అత్యంత ప్రీమియం అనుభవాన్ని అందిస్తుందని పేర్కొంటున్నారు. పిక్సెల్ 9 ప్రో మంచి పనితీరుతో ఉండే ఫోన్ తక్కువ ధరకు కొనుగోలు చేయాలనుకునే వారికి అనువుగా ఉంటుంది. అలాగే బడ్జెట్ ఫోన్ ప్రియులను ఆకట్టుకునేలా పిక్సెల్ 9 ఫోన్ ఉంటుందని వివరిస్తున్నారు. పిక్సెల్ 9 సిరీస్ స్టాండర్డ్ మోడల్‌కు సంబంధించిన 128 జీబీ వేరియంట్ ఫోన్ రూ.74,999 నుంచి ప్రారంభమవుతుంది. పిక్సెల్ 9 ప్రో ధర రూ. 94,999, పిక్సెల్ 9 ప్రో ఎక్స్‌ఎల్ ధర రూ. 1,14,999గా ఉంది. కొత్త పిక్సెల్ 9 సిరీస్ అబ్సిడియన్, పోర్సిలియోన్, వింటర్‌గ్రీన్, పియోనీ, హాజెల్, రోజ్ క్వార్జ్ వంటి వివిధ రంగులలో అందుబాటులో ఉంది. గూగుల్ పిక్సెల్ 9 సిరీస్ ఫోన్లు ఫ్లిప్‌కార్ట్, క్రోమా, రిలయన్స్ డిజిటల్, ఎంపిక చేసిన ఆఫ్‌లైన్ స్టోర్‌ల ద్వారా కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉంటాయి.

### రేపటి నుంచి ప్రీ ఆర్డర్లు

గూగుల్ పిక్సెల్ 9,గూగుల్ పిక్సెల్ 9 ప్రో, గూగుల్ పిక్సెల్ 9 ప్రో ఎక్స్‌ఎల్ ఫోన్ల ప్రీ-ఆర్డర్‌లు గురువారం నుంచి ప్రారంభమవుతాయని గూగుల్ ప్రకటించింది. ప్రీ ఆర్డర్ చేసిన వారికి ఆగస్ట్ 22 నుంచి డెలివరీలను ప్రారంభిస్తామని పేర్కొంది. గూగుల్ పిక్సెల్ ఫోల్డ్ త్వరలో అందుబాటులోకి వస్తుందని నివేదికలు వెల్లడిస్తున్నా, అధికారిక వివరాలు మాత్రం అందుబాటులో లేదు.

దేశీయంగా డిజిటల్ పేమెంట్స్ రోజురోజుకు పెరిగి పోతున్నాయి. డిజిటల్ పేమెంట్స్‌లో కీలకంగా వ్యవహరిస్తున్న నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ) కీలక నిర్ణయం తీసుకున్నది. ఇప్పటి వరకూ తనకు అనుబంధంగా పని చేస్తున్న యూపీఐ బేస్డ్ పేమెంట్ ఆప్ 'భారత్ ఇంటర్ ఫేస్ ఫర్ మనీ భీమ్ ను విడదీస్తున్నట్లు ఎన్పీసీఐ తెలిపింది. రోజురోజుకు డిజిటల్ లావాదేవీలకు పెరుగుతున్న డిమాండ్ కు అనుగుణంగా భీమ్' యాప్‌ను ప్రత్యేక అనుబంధ సంస్థగా ఏర్పాటు చేస్తున్నట్లు మంగళవారం వెల్లడించింది. భీమ్ యాప్‌కు ఎన్పీసీఐ భీమ్ సర్వీసెస్ లిమిటెడ్ గా పేరు పెట్టింది. ఈ భీమ్ యాప్ నిర్వహణ కోసం ఐడీఎఫ్సీ ఫస్ట్ బ్యాంక్ మాజీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ లలితా నటరాజ్‌ను చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ)గా నియమించింది. సంస్థ చీఫ్ బిజినెస్ ఆఫీసర్‌గా రాహుల్ హండా వ్యవహరిస్తారు. ఐడీఎఫ్సీ ఫస్ట్ బ్యాంకు లో డిజిటల్ పార్టనర్ షిప్స్, డిజిటల్ అక్విజిషన్స్ అండ్ పేమెంట్స్ విభాగం అధిపతిగా లలితా నటరాజ్ సేవలందించారు. ఇక రాహుల్ హండా తొలుత ఓఎన్డీసీలో పని చేశారు. గత మార్చిలో భీమ్ బిజినెస్ అధిపతిగా ఎన్పీసీఐలో చేరారు. దేశీయ యూపీఐ ఎకో సిస్టమ్‌లో గూగుల్ పే, వాల్‌మార్ట్ బ్యాక్డ్ ఫోన్‌పేతోపాటు పేటీఎం సంస్థలు ఆధిపత్యం ప్రదర్శిస్తున్న వేళ.. 'భీమ్' యాప్ ను విడిగా ఒక సంస్థగా ఏర్పాటు చేయడం ప్రాధాన్యం సంతరించుకున్నది. అయితే, కేవైసీ నిబంధనలను సరిగ్గా అమలు చేయకపోవడంతో ఆంక్షలు విధించడంతో ఇటీవల పేటీఎం మార్కెట్ వాటా పడిపోయింది. యూపీఐ పేమెంట్స్ మార్కెట్ వాటా పెంచుకోవాలన్న లక్ష్యంతోనే ఎన్పీసీఐ.. భీమ్ యాప్ ను విడదీసి ఉండొచ్చునని భావిస్తున్నారు. నేషనల్ పేమెంట్స్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ)లో ఎన్పీసీఐ భీమ్ సర్వీసెస్ సంస్థ మూడో ప్రధాన సంస్థ కానున్నది. భారత్ ఆవల యూపీఐ లావాదేవీల నిర్వహణకు నేషనల్ ఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్ (ఎన్ఐపీఎల్), దేశీయంగా బిల్లు చెల్లింపుల ఎకో సిస్టమ్ కోసం నేషనల్ భారత్ బిల్ పే లిమిటెడ్ (ఎన్బీబీఎల్) సంస్థలను ఎన్పీసీఎల్ నిర్వహిస్తోంది.

## హీరో మోటో కార్ప్ నికర లాభాల్లో 36 శాతం వృద్ధి.. బట్ మార్కెట్ అంచనాలు మిస్..!



ముఖ టూ వీలర్స్ తయారీ సంస్థ హీరో మోటో కార్ప్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25 తొలి త్రైమాసికం ఆర్థిక ఫలితాల్లో గణనీయ వృద్ధిరేటు నమోదు చేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో రూ.825 కోట్ల నికర లాభం గడించిన హీరో మోటో కార్ప్ ఈ ఏడాది 36శాతం వృద్ధితో రూ.1,123 కోట్ల నికర లాభం గడించింది. ఆపరేషన్స్ ద్వారా 16శాతం పురోగతితో రూ.8,767 కోట్ల నుంచి రూ.10,144 కోట్ల ఆదాయం పెంచుకున్నది. కానీ ఆదాయం, లాభాల్లో మార్కెట్ అంచనాల కంటే తక్కువ వృద్ధి సాధించింది. మార్కెట్ వర్గాలు హీరో మోటో కార్ప్ రూ.1,184 కోట్ల నికర లాభం, రూ.10,477 కోట్ల ఆదాయం సంపాదిస్తుందని అంచనా వేశాయి. దేశంలోకెల్లా అతిపెద్ద టూ వీలర్స్ తయారీ సంస్థ హీరో మోటో కార్ప్.. ఈ ఏడాది ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో ఈవీ స్కూటర్లతోపాటు జాతీయంగా, అంతర్జాతీయంగా పాజిటివ్ ధోరణి నెలకొందని తెలిపింది. రిటైల్స్ సేల్స్‌లోనూ మెరుగుదల ఉందని పేర్కొంది. కస్టమర్ల నుంచి పాజిటివ్ సెంటిమెంట్స్, సానుకూల నైరుతి రుతు పవనాలతోపాటు ఫెస్టివ్ సీజన్ నేపథ్యంలో పలు ఐసీఈ/ ఈవీ స్కూటర్లు, మోటారు సైకిళ్లు ఆవిష్కరిస్తామని తెలిపింది. న్యూ మోడల్ ఎక్స్ ట్రీమ్ 125 సీసీ స్కూటర్లతో 125సీసీ సెగ్మెంట్లో రికవరీ సాధించామని సంస్థ సీఈఓ నిరంజన్ గుప్తా తెలిపారు. ఎంట్రీ, డీలక్స్ 100/110 సీసీ సెగ్మెంట్లో స్ప్లెండర్, పాషన్, హెచ్ఎఫ్ డీలక్స్ వంటి మోటారు సైకిళ్లు 70 శాతానికి పైగా విక్రయం జరుగుతున్నదన్నారు. తమ ఈవీ బ్రాండ్ 'విదా' సేల్స్ పెరగడంతోపాటు మార్కెట్ వాటా పెంచుకుంటున్నదని చెప్పారు.

# కెరీర్ బెస్ట్ ర్యాంక్ సాధించిన రోహిత్ శర్మ!



అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) విడుదల చేసిన తాజా వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ దుమ్మురేపాడు. కెరీర్ బెస్ట్ ర్యాంక్ సొంతం చేసుకున్నాడు. ఇటీవల శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్‌లో రోహిత్ శర్మ అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. మిగతా బ్యాటర్లు అంతా విఫలమైన వేళ.. రెండు హాఫ్ సెంచరీలతో సత్తా చాటాడు. మూడు మ్యాచ్‌ల్లో 52.33 సగటుతో 157 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ ప్రదర్శనతో వన్డే ర్యాంకింగ్స్‌లో రెండో స్థానంలో నిలిచాడు. ఈ క్రమంలో టీమిండియా యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్‌ను వెనక్కినెట్టాడు. 824 పాయింట్స్‌తో పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజామ్ అగ్రస్థానంలో ఉండగా.. రోహిత్ శర్మ 765 రేటింగ్ పాయింట్స్‌తో రెండో స్థానంలో నిలిచాడు. శుభ్‌మన్ గిల్(763), విరాట్ కోహ్లీ(746) మూడు, నాలుగు స్థానాల్లో ఉన్నారు. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత్ కేవలం మూడు వన్డేల సిరీస్ మాత్రమే ఆడనుంది. కాబట్టి రోహిత్ శర్మ అగ్రస్థానం చేరే అవకాశం లేదు. శ్రీలంక పర్యటనలో శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ దారుణంగా విఫలమయ్యారు. కోహ్లీ ర్యాంక్‌లో మార్పు లేకున్నా.. శుభ్‌మన్ గిల్ ఓ స్థానం దిగజారాడు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో కుల్దీప్ యాదవ్.. నాలుగో స్థానంలో నిలవగా.. కేశవ్ మహరాజా, జోష్ హాజెల్ వుడ్, ఆడమ్ జంపా టాప్-3లో కొనసాగుతున్నారు. శ్రీలంక పర్యటనకు దూరంగా ఉన్నా.. జస్‌ప్రీత్ బుమ్రా 8వ స్థానంలో కొనసాగుతున్నాడు. మహమ్మద్ సిరాజ్ ఐదు స్థానాలు దిగజారి 10వ స్థానానికి పడిపోయాడు. శ్రీలంకతో మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియా దారుణంగా విఫలమైంది. మూడు మ్యాచ్‌ల్లో ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. తొలి మ్యాచ్‌ను టై చేసుకున్న భారత్.. తర్వాతి రెండు మ్యాచ్‌ల్లో ఓటమిపాలైంది. దాంతో 27 ఏళ్ల తర్వాత శ్రీలంక 2-0తో సిరీస్ కైవసం చేసుకుంది.

# ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్!



ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ముంబై ఇండియన్స్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ముంబై ఇండియన్స్ సారథ్య బాధ్యతల నుంచి హార్దిక్ పాండ్యాను తప్పించి సూర్యకుమార్ యాదవ్‌కు అప్పగించే అవకాశం ఉన్నట్లు సమాచారం. హార్దిక్ పాండ్యా ఫిట్‌నెస్ సమస్యల నేపథ్యంలోనే ముంబై ఇండియన్స్ మేనేజ్‌మెంట్ ఈ నిర్ణయం తీసుకోనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే సూర్యకుమార్ యాదవ్‌కు టీమిండియా టీ20 సారథ్య బాధ్యతలు దక్కగా.. హార్దిక్ పాండ్యాను వైస్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి కూడా తప్పించారు. ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందు మెగా వేలం జరగనుండటంతో ముంబై ఇండియన్స్ కూడా జట్టును రీబిల్డ్ చేయడంపై ఫోకస్ పెట్టింది. రిటెన్షన్ చేసుకోవాల్సిన ఆటగాళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టింది. మెగా వేలం రూల్స్ ప్రకారం నలుగురు నుంచి ఐదుగురు ఆటగాళ్లను మాత్రమే రిటైన్ చేసుకునే అవకాశం ఉండటంతో జట్లన్నీ పూర్తిగా మారిపోనున్నాయి. ఐపీఎల్ మెగా వేలానికి సంబంధించి ఇప్పటికే బీసీసీఐ ప్రణాళికలు మొదలుపెట్టింది. ఈ ఏడాది డిసెంబర్‌లో మెగా వేలం నిర్వహించే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే రిటెన్షన్ పాలసీని రూపొందించడంపై ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఫోకస్ పెట్టింది. ఇప్పటికే ఫ్రాంచైజీలతో రిటెన్షన్ పాలసీ గురించి చర్చలు కూడా జరిపింది. 7-8 మంది ఆటగాళ్లను రిటెన్షన్ చేసుకునే అవకాశం ఇవ్వాలని ముంబై ఇండియన్స్ కోరినట్లు కూడా వార్తలు వచ్చాయి. అయితే ముంబై ఇండియన్స్ జట్టును మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ వీడుతున్నాడని జోరుగా ప్రచారం జరుగుతోంది ఐపీఎల్ 2024 సీజన్ ముంగిట ముంబై ఇండియన్స్.. రోహిత్ శర్మపై వేటు వేసి హార్దిక్ పాండ్యాను తమ నయా సారథిగా ప్రకటించింది. ఈ నిర్ణయంతో ముంబై ఇండియన్స్ జట్టులో విబేధాలు తలెత్తాయి. హార్దిక్ పాండ్యాకు సీనియర్లు ఎవరూ సహకరించలేదు. ఈ క్రమంలోనే ముంబై ఇండియన్స్ రిటెన్షన్‌కు రోహిత్, జస్‌ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్ ఒప్పుకోలేదని తెలుస్తోంది. ఈ క్రమంలోనే సూర్యకు సారథ్య బాధ్యతలు అప్పగించేందుకు ముంబై ఇండియన్స్ మేనేజ్‌మెంట్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. రోహిత్ శర్మ సారథ్యంలో ముంబై ఇండియన్స్ ఐదు సార్లు విజేతగా నిలిచింది. అయితే రోహిత్ శర్మ కెరీర్ చివరి దశలో ఉండటంతో టీమ్ భవిష్యత్తు గురించి ఆలోచించిన ముంబై ఇండియన్స్.. హార్దిక్ పాండ్యాను సారథిగా ఎంపిక చేసింది. కానీ ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. కనీసం సూర్య సారథ్యంలోనైనా జట్టు పూర్వ వైభవాన్ని అందుకుంటుందా? లేదా అనేది చూడాలి

## స్పోర్ట్స్

## టీమిండియాకు కొత్త బౌలింగ్ కోచ్ గా మోర్నీ మోర్కెల్



టీమిండియా బౌలింగ్ కోచ్‌గా సౌతాఫ్రికా మాజీ క్రికెటర్ మోర్నీ మోర్కెల్ సెలక్ట్ అయినట్లు క్రిక్ బజ్ తెలిపింది. ఆయన నియామకంపై త్వరలోనే బీసీసీఐ అధికారిక ప్రకటన చేయనుంది. టీమిండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్ రికమెండ్ చేయడంతో బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మోర్కెల్ సెప్టెంబర్ 1 నుంచి బౌలింగ్ కోచ్‌గా బాధ్యతలు తీసుకోనున్నట్లు సమాచారం. కాగా.. ఆయన పాకిస్తాన్, ఐపీఎల్?లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టు కోచ్‌గా పని చేశారు. కాగా.. గౌతం గంభీర్ టీమిండియా హెడ్ కోచ్ గా ఎంపికైన తర్వాత, మోర్నీ మోర్కెల్ భారత బౌలింగ్ కోచ్?గా నియమించాలని గంభీర్ పట్టు పట్టాడు. గతంలో గంభీర్, మోర్నీ మోర్కెల్ కలిసి లక్నో సూపర్ జెయింట్స్(%యూ+%) తరపున కోచ్‌గా పని చేశారు. ఈ క్రమంలో బీసీసీఐ మోర్నెల్‌ను బౌలింగ్ కోచ్‌గా నియమించనున్నారు. మోర్కెల్ అంతర్జాతీయ, ఐపీఎల్‌లో సమర్థ కోచ్‌గా గుర్తింపు పొందాడు. 2018లో 39 ఏళ్ల వయస్సులో మోర్కెల్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. సాంకేతిక అంశాల్లో మోర్కెల్‌కు బాగా ప్రావీణ్యం ఉంది. గత ఏడాది భారత్‌లో జరిగిన వన్డే ప్రపంచకప్‌లో పాకిస్థాన్ జట్టు కోచ్‌గా మోర్కెల్ పనిచేశాడు. అయితే పదవీ కాలం ముగియకముందే మోర్కెల్ పాక్ కోచ్‌గా వైదొలిగాడు. మోర్కెల్ దక్షిణాఫ్రికా తరపున 2006- 2018 మధ్య కాలంలో 86 టెస్టులు, 117 వన్డేలు ఆడాడు. 44 టీ 20లు కూడా ఆడాడు. కోచ్‌గా మోర్నీ మోర్కెల్‌కు అపార అనుభవం ఉంది.

గురువారం 15, ఆగస్టు 2024

తరంగాలు

Tharangalu Daily News Paper



# డబుల్ ఇస్మార్ట్ కోసం రామ్ ఫీట్లు

థియేటర్లలో మాస్ ప్రేక్షకులను ఇంప్రెస్ చేయాలంటే హీరో ఏదో ఒక రిస్కీ ఫీట్ చేయాల్సిందే. మూవీ లవర్స్ కోసం అలాంటి రిస్క్ చేసే యాక్టర్లలో ఒకడు రామ్ పోతినేని. పూరీజగన్నాథ్ దర్శకత్వంలో రామ్ నటించిన చిత్రం డబుల్ ఇస్మార్ట్ (ఆనీబీశ్మీ÷ తాపజీసబి). బ్లాక్ బస్టర్ హిట్ ఇస్మార్ట్ శంకర్ సీక్వెల్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రంలో కావ్య థాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. డబుల్ ఇస్మార్ట్ ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా పూరీ టీం ఏదో ఒక అప్‌డేట్‌తో అభిమానులు, సినీ జనాల్లో క్యూరియాసిటీ పెంచుతోంది. కాగా ఈ సినిమా కోసం బాలీ (ఇండోనేషియా)కి వెళ్లి తక్కువ టైంలో తప్పనిసరి పరిస్థితుల్లో 18 కిలోలు బరువు తగ్గానని చెప్పాడు రామ్. కాగా ఈ మూవీలో గన్స్, రౌడీలతో స్టైలిష్ యాక్షన్ పార్టు ఉండబోతున్నట్టు ఇప్పటివరకు వచ్చిన రషెస్ చెప్పకనే చెబుతున్నాయి. దీని కోసం రామ్ ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్నాడు. డబుల్ ఇస్మార్ట్ బీటీఎస్ స్టిల్స్ చూస్తే ఈ విషయం మీకే అర్థమవుతుంది. ఈ మూవీని నైజాంలో ప్రైమ్ షో ఫిలిమ్స్ విడుదల చేస్తుండగా.. తమిళనాడులో పాపులర్ ఫిలిం డిస్టిబ్యూషన్ కంపెనీ శక్తి ఫిలిం ఫ్యాక్టరీ విడుదల చేస్తోంది. ఇప్పటికే ధిమాక్కిరికిరి డబుల్ ఇస్మార్ట్ టీజర్, ట్రైలర్ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. ఈ మూవీలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నాడు. పూరీ కనెక్ట్స్ బ్యానర్ తెరకెక్కిస్తోన్న ఈ మూవీ ఆడియో హక్కులను పాపులర్ మ్యూజిక్ లేబుల్ ఆదిత్య మ్యూజిక్ సొంతం చేసుకుంది.

# ప్రభాస్ సినిమాలో నేను లేను

## అభిమానులకు షాకిచ్చిన మృణాల్ ఠాకూర్

వరుస విజయాలతో జోష్ మీదున్నారు ప్రభాస్. ఆయన హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కనున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో ప్రభాస్ సరసన 'సీతారామం' బ్యూటీ మృణాల్ నటించనున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా వీటిపై ఆమె స్పందించారు. ప్రభాస్‌తో మృణాల్ ఉన్న ఫొటోను ఇన్‌స్టాలో ఓ నెటిజన్ పోస్ట్ చేశారు. 'ఇది హను రాఘవపూడి చిత్రం ఫస్ట్‌లుక్' అని ఆ ఫొటోకు క్యాప్షన్ పెట్టారు. ఈ పోస్ట్‌పై మృణాల్ స్పందించారు. 'మీ ఊహాగానాలకు ఫుల్‌స్టాప్ పెడుతున్నందుకు క్షమించండి. నేను ఈ ప్రాజెక్ట్‌లో లేను' అని కామెంట్ చేశారు. దీంతో రూమర్‌కు చెక్ పడింది. మరి ఇందులో ప్రభాస్ సరసన ఎవరు కనిపిస్తారో అనే చర్చ మరోసారి మొదలైంది. హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా ఓ పీరియాడికల్ డ్రామాగా ఈ చిత్రం రానుంది. దీనికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. పాన్ ఇండియా స్థాయిలో ఇది తెరకెక్కనుంది. తాజాగా దీనికి సంబంధించిన టైటిల్ కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి 'ఫౌజీ' అనే పేరును పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన ఆగస్టు 17న రానున్నట్లు తెలుస్తోంది.







# కంగనా రనౌత్ 'ఎమర్జెన్సీ' ట్రైలర్ రిలీజ్

బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'ఎమర్జెన్సీ' . దివంగత భారత ప్రధాని ఇందిరాగాంధీ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన ఈ సినిమాలో ఇందిరాగాంధీగా కంగనా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రం గతేడాది నవంబరు 24న విడుదల కావాల్సి ఉండగా.. అనుకోని కారణాల వలన విడుదల వాయిదా పడింది. ఆ తర్వాత జూన్ 14న విడుదల చేయానున్నట్లు మేకర్స్ ప్రకటించారు. అయితే ఈ క్రమంలోనే కంగనా పొలిటికల్ ఎంట్రీ ఇవ్వడం హిమచల్ ప్రదేశ్ 'మండి' నియోజకవర్గం నుంచి ఎంపీగా పోటి చేసి గెలవడంతో రాజకీయల్లో బిజీ అయ్యి ఈ సినిమా మళ్లీ వాయిదా పడింది. ఇదిలావుంటే.. తాజాగా ఈ సినిమాను దసరా కానుకగా సెప్టెంబర్ 06న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ ట్రైలర్ చూస్తుంటే.. ఇండో పాక్ టైంలో ఇందిరాగాంధీ తీసుకున్న నిర్ణయాలు.. అలాగే భారతదేశంలో చీకటిరోజులుగా పిలువబడే 'ఎమర్జెన్సీ' గురించి ఈ మూవీలో చూపించబోతున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ చిత్రంలో జయప్రకాష్ నారాయణ్ పాత్రలో అనుపమ్ ఖేర్, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ పాత్రలో శ్రేయస్ తల్పడే కనిపించనున్నారు. జీ స్టూడియోస్, మణికర్ణిక ఫిలిమ్స్ బ్యానర్లు నిర్మిస్తున్న ఈ చిత్రంలో మహిమా చౌదరి, మిలింద్ సోమన్, తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.


# ఆదిపురుష్ ఫెయిల్ కావడంతో ఏడ్చేశాను

## నటి కృతి సనన్ తాజా వేదన

రెబల్ స్టార్ ప్రభాస్, బాలీవుడ్ నటి కృతి సనన్ ప్రధాన పాత్రల్లో వచ్చిన చిత్రం ఆదిపురుష్ బాక్సాఫీస్ వద్ద అట్టర్‌ప్లాప్‌గా నిలిచింది. ఇక ప్రభాస్ రాధేశ్యామ్ తర్వాత మరో డిజాస్టర్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. అయితే ఈ సినిమా పరాజయంపై తాజాగా స్పందించింది నటి కృతి సనన్. ఆదిపురుష్ ప్లాప్ అయినప్పుడు నేను చాలా బాధపడ్డాను. మనం ప్రాణం పెట్టిన సినిమాలు పరాజయం అయితే తీవ్ర కుంగుబాటుకు లోనవుతాం. కొన్నిసార్లు ఏడ్చేస్తాం. అయితే ఈ తప్పు ఎక్కడ జరిగిందోనని ఆలోచిస్తాం. ఎదుటివారి విశ్వాసాలు, మనోభావాలను దెబ్బతీయడం అనేది మా లక్ష్యం కాదు. ప్రతి ప్రాజెక్ట్ వెనుక ఉద్దేశం పాజిటివ్‌గానే ఉంటుంది. అయితే అప్పుడప్పుడు అది కొందరికి నచ్చకపోవచ్చు. ఏది ఏమైనా ఈ అనుభవాల నుండి మనం చాలా నేర్చుకుంటాం. ఒక నటిగా నేను ఎప్పుడు పాజిటివ్‌గా ముందుకెళ్లాలి. తర్వాతి ప్రాజెక్ట్‌లపై దృష్టి పెట్టాలి. ఒక సినిమా హిట్ అవ్వడం అనేది చాలా అంశాల మీదా ఆధారపడి ఉంటుంది. అప్పటివరకు మన పనిని మనం 100 శాతం పూర్తి చేసుకుంటూ వెళ్లాలి అంటూ కృతి వెల్లడించింది.గతేడాది 'క్రూ', 'తేరీ బాతోన్ మే ఐసా ఉల్జా జియా' సినిమాలతో హిట్లు అందుకున్న ఈ భామ ప్రస్తుతం దోపట్టి అనే సినిమాలో నటిస్తుంది. బాలీవుడ్ నటి కాజోల్ దేవ్‌గణ్ నటిస్తున్న ఈ సినిమాకు శశాంక చతుర్వేది దర్శకత్వం వహిస్తున్నాడు



# యశ్ టాక్సిస్ చిత్రంలో అక్షయ్ ఒబెరాయ్



యశ్ హీరోగా మలయాళ దర్శకురాలు గీతూమోహన్ దాస్ 'టాక్సిక్' తెరకెక్కిస్తున్న సినిమా షూటింగ్ ఇటీవలే ప్రారంభమైంది. ఇందులో బాలీవుడ్ నటుడు అక్షయ్ ఒబెరాయ్ భాగమయ్యారు. ఈ విషయాన్ని తెలుపుతూ అక్షయ్ పోస్ట్ పెట్టారు. ఆయన్ని టీమ్‌లోకి ఆహ్వానిస్తూ మూవీ యూనిట్ పంపిన లెటర్‌ను షేర్ చేశారు. 'మీలాంటి ప్రతిభావంతులైన నటులతో కలిసి పనిచేసేందుకు 'టాక్సిక్' టీమ్ ఆసక్తిగా ఉంది' అంటూ అక్షయ్‌ను ప్రాజెక్ట్‌లోకి ఆహ్వానించింది మూవీ యూనిట్. ఈ చిత్రం ప్రకటించిన తర్వాత ఇప్పటివరకు ఇందులోని నటీనటులు గురించి వెల్లడించలేదు. మొదటిసారి అక్షయ్ భాగమైనట్లు తెలుపుతూ పోస్ట్ చేయడంతో అభిమానులు సంబరపడుతున్నారు. ఈ ఏడాదిలో 'ఁ÷టైర్'తో పలకరించిన అక్షయ్.. 'టాక్సిక్'తో కన్నడ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇవ్వనున్నారు. యశ్ నటిస్తోన్న 19వ చిత్రమిది. ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్.. అన్నది ఉపశీర్షిక. వచ్చే ఏడాది ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకురానుంది. 'కేజీఎఫ్' సిరీస్ విజయాల తర్వాత యశ్ నుంచి వస్తున్న సినిమా కావడంతో దీనిపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com